
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## సిఎం హెూదాలో చంద్రబాబు

- ట్వీట్ చేసిన భువనేశ్వరి

అమరావతి, మహానాడు:
నారా చంద్రబాబు నాయుడు సీఎం హెూదాలో శాసన సభలో అడుగు పెట్టడంపై ఆయన సతీమణి భువనేశ్వరి ట్వీట్ చేశారు. శాసన సభలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అంటూ నారా భువనేశ్వరి చేసిన వీడియో పోస్ట్‌లో నిజం గెలిచింది,ప్రజాస్వామ్యం నిలిచింది. ప్రజలకు ప్రణామం అంటూ వ్యాఖ్యానించారు. నాటి సభలో చంద్రబాబు శపథం, నేడు అదే సభలో ముఖ్యమంత్రి హెూదాలో అడుగుపెట్టడంపై భువనేశ్వరి హర్షం వ్యక్తం చేస్తు, ట్వీట్ చేశారు.

# పట్టు'వదిలిన' విక్రమార్కుడు..



- పడిన చోటనే తిరిగి నిలబడిన బాబు
- వికృతానందం పొందిన చోటనే జగన్ విషాదం
- బూతులు తిట్టించిన నోటితోనే బ్రతిమిలాడుకున్న దౌర్భాగ్యం
- జగన్ వినతిని పెద్దనమనసుతో మన్నించిన చంద్రబాబు
- ఒక్కరోజుకు జగన్ వాహనానికి అనుమతి
- మంత్రుల తర్వాత ప్రమాణానికి బాబు అంగీకారం
- వెనుక గేటు నుంచి జగన్ వీరోచిత ప్రవేశం
- ఒక అవమానం.. మరో అహంకారానికి సాక్షిగా నిలచిన సభ

(మార్తి సుబ్రహ్మణ్యం)

మనిషి ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి. లేకపోతే కాలమే కాలస్పమై కాటేస్తుంది. నిలువెల్లా అహంకారం-నియంతృత్వాన్ని పులుముకున్న ఒకనాటి పాలకుడు జగన్‌కు ఈ సూత్రం సరిగ్గా సూటవుతుంది. అందుకు తాజా అసెంబ్లీ సమావేశమే సాక్షి. నెలక్రితంవరకూ రాజకీయ ప్రత్యర్థులను శత్రువుల మాదిరిగా వెంటాడిన వేటాడిన జగన్మోహన్‌రెడ్డి తాజా దయనీయం.. తనను గత పాలకుడు జైల్లో పెట్టి వేధించినా, చివరకు సభలో తన భార్యను కౌరవసభ్యులు అవమానించినా హుందాగా ఆ పాత చేదు జ్ఞాపకాలను మరిచిపోయి.. తనను అవమానించిన అదే జగన్మోహన్‌రెడ్డి వేడికోలును దొడ్డమనసుతో క్షమించిన చంద్రబాబు. ఇవే.. తాజా ఏపీ శాసనసభలో చిరస్థాయిగా నిలిచిపోయే దృశ్యాలు.

నిండుసభలో తన భార్యను అవమానించి.. ఆనక తనతో జీవితంలో తొలిసారి కన్నీరు పెట్టించిన జగన్నాటక సూత్రధారి జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థనను ముఖ్యమంత్రి, సభానాయకుడు చంద్రబాబునాయుడు పెద్దమనసుతో క్షమించారు. మంత్రుల ప్రమాణస్వీకారం తర్వాత.. తొలి వరసలో తనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఇవ్వాలన్న జగన్‌రెడ్డి అభ్యర్థనను చంద్రబాబు మన్నిం చారు. దానితో జగన్ మంత్రుల తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. నిజానికి జగన్‌కు ఈ సభలో ఎలాంటి ప్రత్యేకతలు, సౌకర్యాలు, ప్రొటోకాల్ ఏమీ లేవు. ఎందుకంటే ఆయన సాధారణ ఎమ్మెల్యేనే కాబట్టి. ఆయన వైసీపీ ఫ్లోర్‌లీడర్ మాత్రమే. సాధారణ ఎమ్మెల్యే మాదిరిగానే జగన్ వాహనాలు కూడా అసెంబ్లీ బయటే ఉంచాలి. కానీ జగన్ అభ్యర్థన మేరకు తొలిరోజు మాత్రమే లోపలికి అనుమతించారు. దానికోసం జగన్ చాలా పెద్ద పైరవీనే చేసేవారట. ఇది చంద్రబాబు నాయుడు పెద్దరికానికి.. జగన్‌రెడ్డి చిల్లరతనానికి నిలువెత్తు నిదర్శనం. మిగతా.. 2లో

## రైతుల సమస్యలపై పోచారం సలహాలు తీసుకుంటాం..

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- పోచారంతో భేటీ అయిన రేవంత్

హైదరాబాద్, జూన్21, మహానాడు:
తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలవడం జరిగిందని పెద్దలుగా అండగా నిలబడాలని వారిని కోరామని సి ఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్ లో చేరారనీ, రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం అన్నారు రైతు రుణమాఫీ విధివిధానాలపై ఇవాళ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నామని,భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తామన్నారు.



నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం.ఇది రైతు రాజ్యం రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం అని ఆయన అన్నారు..

## కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక

- రాష్ట్రంలో రబీ కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక
- రబీ కరువు పరిస్థితులను అధ్యయనం చేసిన కేంద్ర బృందం.
- నష్టపోయిన పంట వివరాలపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక.
- రైతులను ఆదుకోవడానికి సత్వరమే రూ.319.77 కోట్లు సాయం చేయాలి.
- ఉపాధి హామీ పథకం క్రింద అదనంగా మరో 50 పని రోజులు కల్పించాలి.
- రాష్ట్ర విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్

విజయవాడ, మహానాడు:
రబీ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్రబృందాన్ని సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని రాష్ట్ర విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్ జైన్ కోరారు. ఇందులో భాగంగా విజయవాడలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో ఆయన శుక్రవారం కేంద్ర కరువు బృందంతో సమావేశమై రాష్ట్రంలో కరువు పరిస్థితులను వివరించారు. మిగతా.. 2లో



## ఈపూరుపాలెంలో యువతి హత్య...

- సీఎం సీరియస్
- నేర స్థలికి హెూంమంత్రి

బాపట్ల జూన్21,మహానాడు:
బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలెంలో గుర్తు తెలియని దుండగులు దారుణంగా హతమార్చారు. రైల్వే పట్టాలపై మిగతా.. 2లో



## ఏపి శాసనసభ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు నామినేషన్

అమరావతి, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరున శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.
ఈ నామినేషన్‌ను అయ్యన్నపాత్రుడు తరపున కూటమి నేతలు నామినేషన్ దాఖలు చేశారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వారికి అప్పగిస్తే సింగరేణి కుదేలు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదారాబాద్ జూన్ 21మహానాడు:
సింగరేణి వంటి ప్రభుత్వ సంస్థలకు కేంద్రం కొత్తగా తెచ్చిన చట్టంలోని 17 (ఏ) ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ ద్వారా బొగ్గు బ్లాకులు కేటాయించే అవకాశం ఉన్న దానిని పక్కనపెట్టి వేలం పాటలో పెట్టి ప్రైవేట్ వారికి అవకాశం కలిగించడం అంటే ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని కుదేలు చేయడమేననీ డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.
బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియ సభలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి మల్లు విక్రమార్క మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర ఉన్న



సింగరేణి సంస్థ ఇప్పుడు 39 బొగ్గు గనులతో నడుస్తున్నప్పటికీ కొత్త గనుల కేటాయింపు లేకపోతే ప్రస్తుతం ఉన్న గనులు క్రమంగా తగ్గిపోతాయి. రానున్న ఐదు మిగతా.. 9లో

## ముద్రగడ పద్మనాభరెడ్డి అనే నేను...

- పేరు మార్చుకున్న ముద్రగడ పద్మనాభం
- పద్మనాభరెడ్డిగా గెజిట్‌లో మార్పు
- ఇక కాపుల పేరెత్తితే చెప్పుతో కొడతామన్న బలిజనాడు కన్వీనర్ ఓవి రమణ
- ముద్రగడ రెడ్డి ఎలా అవుతారంటున్న రెడ్డి సంఘం నేతలు
- మారింది పేరే తప్ప కులం కాదంటున్న కాపు సంఘాలు
- కాపు ఉద్యమనేత ఇకపై రెడ్డినేత అంటూ సోషల్‌మీడియాలో సెటైర్లు
- కాపుకులంతో వీడిన ముద్రగడ అనుబంధం
- రాజకీయాల్లో ఇక ఆయన ప్రాధాన్యతకు తెర




02



## దేశ అవసరాలకు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తి...

- బొగ్గురంగంలో ఆత్మనిర్భరతకు కృషి.
- విద్యుత్, సిమెంట్, ఇతర పరిశ్రమలకు బొగ్గు నిరంతర సరఫరా పెంచడంపై పనిచేస్తున్నాం
- కోల్ గ్యాసిఫికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్న కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి.
- సింగరేణి విషయంలో రాజకీయాలొద్దు.. కోల్ ఇండియా తరహాలో సింగరేణికి ప్రాధాన్యత
- బొగ్గు వేలంలో సంపూర్ణ పారదర్శక విధానం
- హైదరాబాద్‌లో 10వ విడత కమర్షియల్ మైనింగ్ వేలం
- వేలానికి అద్భుతమైన స్పందన

హైదరాబాద్ జూన్ 21 మహానాడు:
రానున్న రోజుల్లో దేశ అవసరాలకు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తిని పెంచుతూ మిగతా.. 2లో



## కేసీఆర్‌కు షాక్

- కాంగ్రెస్ గూటిలో పోచారం
- రేవంత్‌ను ఆకాశానికెత్తిన పోచారం
- మరో 20 మంది కాంగ్రెస్ వైపు?
- మరికొందరు టీడీపీ వైపు?
- టీడీపీలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ శాసనాసభపక్షం కాంగ్రెస్‌లో విలీనం?
- బీఆర్ఎస్‌లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లానేనా?
- శరవేగంగా మారుతున్న పరిణామాలు
- 'కారు' బేజారు

03



## నోరులేని ఈవీఎంలను నిందిస్తారా?

- ముందు మీ నోరు శుభ్రం చేసుకొని అనుమానాలు నివృతి చేసుకోండి
- ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఈ నోరు ఏమైంది?

04

2

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024

# ఈపూరుపాలెంలో యువతి హత్య...

(మొదటిపేజీ తరువాయి..)

పడవేశారు. ఆ యువతిని అత్యాచారం చేసి హతమార్చినట్టు ఘటనా స్థలిలో ఆధారాలు కనిపిస్తున్నాయి. డెడ్ బాడీని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. యువతి శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నాయి. ఆమెను తీవ్రంగా హింసించి క్రూరంగా హతమార్చినట్టుస్థానికులు



భావిస్తు న్నారు. నేర స్థలిని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సందర్శిం చారు. బాధిత యువతి నెల్లూరు జిల్లా వాసి సుచరితగా గుర్తించారు.

### కదలిన యంత్రాంగం

బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాలెంలో సుచరిత హత్య కేసుపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. హత్య జరిగిన ప్రాంతానికి వెళ్లాలని హోంమంత్రి వంగలపూడి అనితను ఆదేశించారు. వెంటనే ఘటన జరిగిన ప్రాంతానికి



వెళ్లి బాధిత కుటుంబాన్ని కలవాలని, ప్రభుత్వం తరపున మృతురాలి కుటుంబానికి అండగా ఉండాలని హోంమంత్రికి సీఎం ఆదేశాలు జారీ చేశారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు సీఎం చంద్రబాబు.
దర్యాప్తులో అలసత్వం లేకుండా జాప్యం జరగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. సీఎం ఆదేశాలతో హత్య జరిగిన ఈపురుపాలేనికి హోంమంత్రి అనిత బయలుదేరారు.

ఈ హత్యోందంతాన్ని సీరియస్‌గా తీసుకోవాలని డీజీపీ తిరుమలరావును ఆదేశించారు.

# నలుగురు యువకులు గల్లంతు

వేట పాలెం జూన్21మహానాడు:

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురంలో నలుగురు యువకులు గల్లంతు. తీరం ఒడ్డుకు కొట్టుకువచ్చిన ఇద్దరి మృత దేహాలు తేజ(21)కిషోర్(22). ఇంకా నితిన్(22) అమూల్ రాజ్ (23)ల కోసం గాలింపు చేపట్టిన పోలీసులు. వీరు ఏలూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన వారిగా గుర్తించారు.

# కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక

(మొదటిపేజీ తరువాయి..)

నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని కరువు ప్రభావిత మండలాల్లో నాలుగు రోజులుగా పర్యటించిన కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సీఈఓ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహాన్ నేతృత్వంలోని సభ్యులు డా.పొన్నుస్వామి, సునీలే దుబే, చిన్మయ్ పుండ్లికరావు గోత్కరే, ఆశిష్ పాండే, అరవింద్ కుమార్ సోని, మన్నూజీ ఉపాధ్యాయ్, ఎస్ సి కశ్యప్, మదన్ మోహన్ మౌర్య, అనురాధ బట్నా ఈ మేరకు స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఎండి రోణంకి కూర్మనాథ్, ఇతర అధికారులతో భేటీయై చర్చించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తుల శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి శ్రీ అజయ్ జైన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు పరిస్థితులను కేంద్ర బృందానికి వివరించారు. ఆరు జిల్లాల్లో 63 తీవ్ర కరువు మండలాలు, 24 మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు. సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33 శాతం అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని అన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.319.77 కోట్లు సాయం చేయాలని కోరారు. అలాగే, ఉపాధిహామీ పథకం క్రింద అదనంగా మరో 50 పనిరోజులు కల్పించాలని కేంద్ర బృందానికి అజయ్ జైన్ విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ( పి ఎం ఎఫ్ బి వై) సీఈఓ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రితేష్ చౌహాన్ మాట్లాడుతూ కరువు కారణంగా నష్టపోయిన పంటల వివరాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వెల్లడించారు. పంట నష్టం జరిగిన రైతులను అన్ని విధాలా ఆదుకునేలా చూస్తామన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ కరువు పరిస్థితుల వాస్తవికతను తెలియజేశాయని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో రైతులు కరువు వల్ల జరిగిన నష్టాన్ని వివరించారని చెప్పారు. త్వరగా కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించి వీలైనంత మేర ఆదుకోవడానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని రితేష్ చౌహాన్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ సి. హరి కిరణ్, రిహబిలిటేషన్ రీసెటిల్మెంట్ శాఖ కమిషనర్ డా. సి.శ్రీధర్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఆర్. అమరేంద్ర కుమార్, పీఆర్ ఆర్డి జాయింట్ కమిషనర్ శివ ప్రసాద్, ఈ ఎన్ సి ఆర్ డబ్ల్యు ఎస్ చీఫ్ ఇంజినీర్ -2 టి. గాయత్రి దేవీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ జాయింట్ డైరెక్టర్ రవీంద్ర, భూగర్భ జలవనరులశాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్. శ్రీనివాసరావు, భూగర్భ జలవనరులశాఖ డిప్యూటీ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ తిరుమలరావు, అర్బన్ వాటర్ సప్లై శాఖ చీఫ్ ఇంజినీర్ బ్రహ్మాజీ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టు'వదిలిన' విక్రమార్కుడు..

(మొదటిపేజీ తరువాయి..)

కొత్తగా కొలువుతీరిన సభలో మరో విశేషం. అది చంద్రన్న శపథం! తన భార్యను నిండుసభలో కౌరవులతో తట్టిపోస్తుంటే.. మందలించాల్సింది పోయి.. వారి బూతులను ఆనందిస్తూ వికటాట్టహాసం చేసి, వికృతానందనం పొందిన జగన్‌రెడ్డి శాడిజంపై శివమెత్తిన చంద్రబాబు.. తాను మళ్లీ సీఎంగానే ఈ సభకు వస్తానని ప్రతిన చేసి, సభను బహిష్కరించారు. దానిని కూడా ఎద్దేవా చేసిన వైసీపీ కౌరవ సభ్యులు, ఇక చంద్రబాబు జన్మలో సీఎం కాదు కదా.. కుప్పం ఎమ్మెల్యేగా కూడా గెలవడని అవహేళన చేసిన దురహంకారం అందరికీ గుర్తుండే తీరాలి. ఇప్పుడా దుశ్శాశనులెవరూ సభలోకి అడుగుపెట్టలేదు. సీన్ కట్ చేస్తే.. చాణక్యశపథం చేసిన ఆ చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడిలా రాష్ట్రం చుట్టి, అధికారంలోకి వచ్చి.. మళ్లీ అదే సభలో శాసనసభాపక్ష నేతగా గెలిచి నిలిచారు. అలా.. 'పట్టువదిలిన' విక్రమార్కుడిలా చంద్రబాబు చిద్విలాసం చిందిస్తూ, ముకుళిత హస్తాలతో సభ్యులకు నమస్కరిస్తూ లోపలికి అడుగుపెట్టారు.

అదే చంద్రబాబును అవ హేళన చేయించిన జగన్‌రెడ్డి స్థానం, ఇప్పుడు ఎక్కడో తెలియని దురవస్థ. మంత్రుల తర్వాత తనను ప్రమాణ స్వీకారం చేయించమని దేబిరించే దుస్థితి. ఒక్కరోజుకు తన కారును లోపలికి అనుమతించండి... ప్లీజ్ అని, దీనంగా వేడుకునే దయనీయం. ప్రమాణస్వీకారం కూడా తడబడుతూ.. చివరకు తన పేరు చివర రెడ్డిని కూడా మరిచి, మళ్లీ తత్తరపడి సర్దుకున్న వైచిత్రి. ఇంతకాలం బతికి ఇంటివెనక.. ఏదో అన్నట్లు.. ఐదేళ్లు సగర్వంగా అసెంబ్లీ మెయిన్ గేటు నుంచి వెళ్లిన జగన్.. ఇప్పుడు వెనుక నుంచి



వెళ్లడం మరో విషాదం.

కాలం ఎల్లకాలం ఎవరి పక్షాన ఉండదు. విజయలక్ష్మి పర్మినెంట్‌గా ఎవరి భుజాలపై భేతాళుడిలా ఫెవికాల్ మాదిరిగా ఉండిపోదు. అధికారం ఉన్నప్పుడు అణిగిమణిగి ఉంటేనే లోకం హర్షిస్తుంది. మనిషిలో మంచి-మర్యాద-మానవత్వం ఉన్న వారిని సమాజం గౌరవిస్తుంది. సదరు వ్యక్తి కష్టకాలంలో ఉంటే సానుభూతి ప్రదర్శిస్తుంది. అందుకు భిన్నంగా.. ఎదుటివారిని అనాగరికంగా-అమానుషంగా-అరాచకంగా వేటాడి వేధించి.. వికృత-పైశాచికానందం పొందితే, తదనంతర పరిస్థితులు జగన్ ఎదుర్కొనే విషాదంగానే ఉంటుంది. ఇది అధికారంలో ఉండేవారందరికీ ఒక గుణపాఠం. అందుకు ఎవరూ మినహాయింపు కాదు.

# కేజ్రీవాల్‌బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే

న్యూఢిల్లీ, మహానాడు:

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది.

కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఇడి హైకోర్టుకు వెళ్లింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. ఇడి పిటిషన్‌పై విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ ఇవ్వకూడదని కోర్టు తెలిపింది.

గురువారం ఢిల్లీ మద్యం స్కామ్ సంబంధిత మనీ లాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రత్యేక న్యాయమూర్తి నియాయ్ బిందు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దశలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఈ బెయిల్ ఆదేశాలను కనీసం 48 గంటల పాటు నిలిపి వేయాలని, తాము ఎగువ కోర్టుకు వెళ్లేందుకు వీలు కల్పించాలని



వేడుకుంది. అయితే ఈ అభ్యర్థనను ప్రత్యేక న్యాయమూర్తి తోసిపుచ్చారు. కేజ్రీవాల్ రూ 1 లక్ష పూచీకత్తుతో విడుదలకు ఆదేశించిన కోర్టు కొన్ని షరతులు విధించిన విషయం విదితమే.

# జయశంకర్ త్యాగాలు మరువ లేనివి : కేసీఆర్



హైదారాబాద్ జూన్21 మహానాడు:

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. నేడు జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు.

'పదేళ్ల పాటు కొనసాగిన బీఆర్ఎస్ ప్రగతి పాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉంది. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నేటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మరింతగా ఇనుమడింప జేసే దిశగా పాలన అందించిన నాడే వారికి ఘన నివాళి అర్పించినవారమవుతాం అని కేసీఅర్ తెలిపారు.

# ముద్రగడ పద్మనాభరెడ్డి అనే నేను...

**కొందరు లవ్‌జిహాద్‌లో భాగంగా హిందు-క్రైస్తవ మతం నుంచి ముస్లింగా మారుతుంటారు. మరికొందరు హిందు-ముస్లిం మతం నుంచి క్రైస్తవులుగా మారుతుంటారు. ఇది మనం కొన్ని దశాబ్దాలుగా చూస్తున్న మతాల ముచ్చటనే. కానీ కులాలు మారడం మీరెప్పుడైనా చూశారా? అసలు రాజ్యాంగంలో అలాంటి సౌకర్యం ఉందా? ఒక కులం నుంచి మరో కులానికి మారవచ్చా?..యస్.. మారవచ్చంటున్నారు మొన్నటి కిర్లంపూడి కాపుపీఠాధిపతి.. నేటి రెడ్డి నేత 'ముద్రగడ పద్మనాభరెడ్డి'!**

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎవరికైనా 'కార్డు' ఉన్నంతవరకే గుర్తింపు. అది పోతే ఇంట్లో పనిచేసే పాలేరు కూడా పట్టించుకోడు. ఇప్పుడు ముద్రగడ పద్మనాభంరెడ్డిగా మారిన, మొన్నటి కాపు నేత ముద్రగడ పద్మనాభం కూడా అంతే. ముద్రగడ అంటే కాపులకు ఒక బ్రాండ్ ఇమేజ్. కిర్లంపూడి కేంద్రంగా ఆయన చేసిన కుల రాజకీయాలే ఆయనకు ఆ కీర్తి తెచ్చిపెట్టాయి. ముఖ్యమంత్రులను కూడా భయపెట్టే కులం కార్డు ఆయనది. ఆయన ఎక్కడ కన్నెర్ర చేస్తారోనన్న భయం పాలకుల్లో ఉండేది.

ఒక్కముక్కలో చెప్పాలంటే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్- విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులకు ఎంత ఇమేజ్ ఉండేదో.. ముద్రగడకూ అంతే ఇమేజ్ ఉండేది. కారణం కులం. జనాభాలో పెద్ద సంఖ్యాబలం ఉన్న కాపులకు ఆయన తిరుగులేని నాయకుడు. బట్ ఇప్పుడు ఉత్తి పద్మనాధం మాత్రమే. కాపు నుంచి రెడ్డిగా మారిన ముద్రగడ పద్మనాధరెడ్డిని, రేపటి నుంచి ఎవరూ దేకే పరిస్థితి లేదు. కిర్లంపూడి చెట్టు-పుట్టలతో సహా!

అతిగా ఆశపడ్డ మగవాడు బాగుపడినట్లు చరిత్రలో కనిపించదు. ఇది రజనీకాంత్ డైలాగు మాత్రమే కాదు. నిజ జీవితంలో కూడా ఇదే కనిపిస్తుంది. ఒకప్పుడు కాపునేతగా పాల కులకు చెమటలు పట్టించిన కిర్లంపూడి కాపు పీఠాధిపతి శ్రీమాన్ ముద్రగడ పద్మనాభం, ఇప్పుడు 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్‌లో పేరు మార్చుకోవడం పెను విషాదం. తమపై తమకు ఎక్కువ నమ్మకం-భ్రమలున్న వారి రాజకీయ జీవితాలు చివరాఖరకు ఇలాగే విషాదంగానే ముగుస్తుంది. అందుకు ఒకప్పటి కాపునేత-ఇప్పటి రెడ్డినేత ముద్రగడ వ్యవహారం ఒక కేస్ స్టడీ. కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం, చివరకు కులాన్ని కూడా వదిలేసుకున్న ఒక తండ్రి త్యాగం.. 'ప్రతి తండ్రీ ఒక ధృతరాష్ట్రుడే'నని స్పష్టం చేసేదే. వారసుల ఉన్నతి కోసం పాకులాడే తండ్రులకు ఇదో గుణపాఠం. కొడుకు రాజకీయ భవిష్యత్తు కోసం, జనసేనాధిపతి పవన్ కల్యాణ్‌ను కులం ముగ్గులోకి దింపి, తాను రాజగురువు అవతారమెత్తాలన్న ముద్రగడ వ్యూహం వికటించింది. చివరకు తన అసలు ముసుగు తొలగించి, రెడ్లపార్టీగా ముద్ర ఉన్న వైసీపీలో చేరడం మరో విషాద మలుపు. కొడుకును ఎంపీనో, ఎమ్మెల్యేనో చేసి, తన శేషజీవితాన్ని కిర్లంపూడి పీఠంలో గడిపేద్దామన్న ఆలోచన వికటించింది. తాను చేయెత్తి జైకొట్టిన జగన్ కూడా ఆయనకు ఝలక్ ఇచ్చారు.

పవన్ తనకు సీటివ్వలేదన్న కసితో.. "పిఠాపురంలో పవన్ గెలిస్తే పేరు మార్చుకుని పద్మనాభరెడ్డిగా మార్చుకుంటా"నని మంగమ్మశపథం చేసిన ఈ మాజీ కాపునేత సవాల్‌ను, పిఠాపురం కాపులు సీరియస్‌గా తీసుకుని, జనసేన దళపతిని 70వేల మెజారిటీతో గెలిపించారు. దానితో పేరు మార్చుకోక తప్పలేదు. ఆరకంగా కాపునేత పద్మనాభం కాస్తా.. పద్మనాభరెడ్డిగా గెజిట్‌లో మార్చుకోవటం అనివార్యమయింది.

ఇప్పుడు ముద్రగడ పద్మనాభరెడ్డిది విచిత్ర పరిస్థితి. ఇకపై కాపుల గురించి మాట్లాడే నైతిక అర్హత కోల్పోయారు. అలాగని రెడ్లకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తే, రెడ్డి సంఘాలు ఆయన కులమార్పును ఒప్పుకోవడం లేదు. 'కాపు వచ్చి మా రెడ్డికులంలో చేరితే ఎందుకు ఆహ్వానిస్తామ'ని ముందరి కాళ్లకు బంధం వేస్తున్నారు. కాకపోతే.. రేపటి నుంచి జగనన్న పిలిచి.. టీడీపీలో ఉన్న రెడ్లపై విమర్శలు చేయమని చెబితే, అప్పుడు మహదానందంగా పద్మనాభరెడ్డి పేరుతో, విమర్శలు చేసి శునకానందం పొందవచ్చు.

అటు కాపు-బలిజ సంఘాలు కూడా.. ఇకపై కులం మారిన పద్మనాభరెడ్డి, కాపుల గురించి మాట్లాడితే సహించేది లేదని అల్టిమేటమ్ ఇస్తున్నాయి. 'ఇకపై ముద్రగడ కాపు-బలిజల సమస్యలు, రిజర్వేషన్ల గురించి మాట్లాడితే చెప్పుతో కొడతాం. ఆయన తనంతట తానే కాపు కులం నుంచి వెలివేసుకున్నారు. ఈరోజు నుంచి ఆయనను కులం మారిన రెడ్డిగానే చూస్తామే తప్ప కాపుగా చూడం. అయినా కాపు రిజర్వేషన్ల గురించి మెట్టుతో కొడతాం. ఇక కాపుల గురించి మాట్లాడే నైతిక అర్హత ఆయన కోల్పోయారు. అప్పట్లో ముద్రగడ-జోగయ్యకు వ్యతిరేకంగా మాట్లాడిన నాపై వారి అనుచరులు దాడి చేశారు. ఇప్పుడు వారిద్దరికీ కాపు-బలిజ గురించి మాట్లాడే నైతిక హక్కు పోయింద'ని టీటీడీ మాజీ సభ్యుడు, బలిజనాడు కన్వీనర్ డాక్టర్ ఓవి రమణ వ్యాఖ్యానించారు.

దీన్నిబట్టి పాపం కులం మారిన ముద్రగడ, ఉభయభ్రష్టత్వం చెందినట్లు స్పష్టమవుతుంది. అటు కాపులకు- ఇటు కొత్తగా కులం స్వీకరించిన రెడ్లకు కాకుండా పోయిన ముద్రగడ రాజకీయ జీవితం, ఇంత విషాదంగా ముగుస్తుండటం జాలి వేస్తోంది. అన్నట్లు.. కిర్లంపూడిలో ముద్రగడతో సంసారం చేసే ఆయన ఆస్థాన కాపు సంఘ నేతలు కూడా, రెడ్డిగా రూపాంతరం చెందారా? లేదా? అన్నదే డౌటనుమానం.

అటు ముద్రగడ పద్మనాభరెడ్డి పేరు మార్పుపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. రేపటి నుంచి రెడ్డికుల సమస్యలపై కంచాలు-చెంచాలు మోగిస్తారామో అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు.'ముద్రగడతో రోజూ ప్రెస్‌మీట్లలో పాల్గొనే కాపు నేతలు మాత్రం కులం మార్చులేదు. అంటే ఆయన పలుకుబడి ఏమిటో అర్థం చేసుకోండి. కిర్లంపూడే నమ్మని ముద్రగడను ఎవరు నమ్ముతారు' అంటూ ఎకసెక్కాలాడుతు న్నారు. అటు కాపు సంఘాలు కూడా మారింది ఆయన పేరే తప్ప కులం కాద ంటున్నారు. ఫాఫం.. ముద్రగడ పద్మనాభ రెడ్డికాపు!

# దేశ అవసరాలకు తగ్గట్లుగా బొగ్గు ఉత్పత్తి...

(మొదటిపేజీ తరువాయి..)

ఈ రంగంలో ఆత్మనిర్భరత కోసం కృషిచేస్తామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

బొగ్గుపై ఆధారపడిన విద్యుదుత్పత్తి, సిమెంట్ తయారీతో పాటుగా ఇతర పరిశ్రమలకు బొగ్గు కొరత రాకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం హైదరాబాద్‌లో.. జరిగిన 10వ విడత కమర్షియల్ మైనింగ్ వేలం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. బొగ్గు రంగంలో అత్యాధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ పద్ధతులను అవలంబించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

కోల్ గ్యాసిఫికేషన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బొగ్గుద్వారా జరుగుతున్న విద్యుదుత్పత్తిని మరింత పెంచే దిశగా కోల్ గ్యాసిఫికేషన్ ఓ విప్లవాత్మకమైన సంస్కరణ కానుందన్నారు. 2030 నాటికి 100 మిలియన్ టన్నుల కోల్ గ్యాసిఫికేషన్ టార్గెట్ గా పనిచేస్తామన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా చక్కటి ఫలితాలను సాధించేందుకు 100 రోజుల ప్రణాళిక, వచ్చే ఐదేళ్ల కోసం ప్రణాళిక రూపొందించుకుని పని ప్రారంభించామన్నారు.

తెలంగాణలోని సింగరేణి విషయంలో రాజకీయాలకు చోటు లేదని ఈ విషయంలో అనవసరంగా రాజకీయాలు చేయొద్దని విపక్ష పార్టీలకు సూచించారు. కోల్ ఇండియాకు ఇచ్చిన




ప్రాధాన్యతనే సింగరేణికి కూడా కేంద్రం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో సింగరేణిని కేంద్రం ఆదుకునే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తామన్నారు.

రెండు గనుల విషయంపై కేంద్రం దృష్టి సారించిందని ఒడిశాలోని నైని ప్రాజెక్టుపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని కిషన్ రెడ్డి వెల్లడించారు. బొగ్గు గనుల విషయంలో దేశవ్యాప్తంగా ఒకే పాలసీని కేంద్రం అమలు చేస్తోందన్నారు. ఈ విషయంలో ఎలాంటి పక్షపాతం లేకుండా పనిచేస్తామన్నారు. సింగరేణిలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని అధిగమించి సింగరేణి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. గనుల వేలం అనేది ఓ బహిరంగ ప్రక్రియ అని ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సింగరేణి విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తులను పరిశీలిస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గత పదేళ్లలో బొగ్గురంగంలో సాధించిన ప్రగతిని, భవిష్యత్తుకోసం పెట్టుకున్న లక్ష్యాలను ఆయన వివరించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024

# కేసీఆర్‌కు షాక్

- కాంగ్రెస్ గూటిలో పోచారం
- రేవంత్‌ను ఆకాశానికెత్తిన పోచారం
- మరో 20 మంది కాంగ్రెస్ వైపు?
- మరికొందరు టీడీపీ వైపు?
- టీడీపీలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు
- బీఆర్ఎస్ శాసనాసభపక్షం కాంగ్రెస్‌లో విలీనం?
- బీఆర్ఎస్‌లో మిగిలేది కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లానేనా?
- శరవేగంగా మారుతున్న పరిణామాలు
- 'కారు' బేజారు

(మార్తి సుబ్రహ్మణ్యం)

ప్రధాని రేసులో తానూ ఉన్నానని సగర్వంగా చాటుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేతి నుంచి, కారు స్టీరింగ్ జారిపోతున్న పరిస్థితి. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటుకూ దిక్కులేని విషాద పరిస్థితిలో ఉన్న బీఆర్ఎస్‌కు.. సీనియర్ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఝలక్ ఇచ్చారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయన ఇంటికెళ్లి కాంగ్రెస్ కండువా కప్పేశారు. తనయుల సహా కాంగ్రెస్ తీర్థం తీసుకున్న పోచారం కూడా.. తాను సొంతింటికి వెళ్లానని సగర్వంగా చెప్పారు. ఆయన ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు చేసిన ఆందోళనలు ఏమీ ఫలించలేదు.

కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన, పోచారం లాంటి నాయకుడే జంప్‌జిలానీ లిస్టులో జాయినయిన తర్వాత.. బీఆర్ఎస్ నావ మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటి సమాచారం ప్రకారం 20 మంది ఎమ్మెల్యేలు కారు దిగి, కాంగ్రెస్‌కు జైకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారట. మిగిలిన వారు టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధంచేసుకున్నారట.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో ఎక్కువమంది టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. తమ నియోజకవర్గాల్లో ముస్లింల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వీరు బీజేపీ కంటే, టీడీపీ వైపే మొగ్గు చూపుతున్నారట. మాజీ ఎమ్మెల్యేలు సైతం టీడీపీలో చేరేందుకు సిద్ధమై, చంద్రబాబునాయుడు అపాయింట్ మెంట్ అడిగినట్లు తెలుస్తోంది.

ఈ విషయంలో కాంగ్రె స్ కేసీఆర్ దారిలోనే నడుస్తున్నట్లు కనిపిస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉండగా కాంగ్రెస్, టీడీపీ శాసనసభాపక్షాన్ని బీఆర్ఎస్‌లో విలీనం చేసుకున్నారు. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అదేబాటలో నడుస్తున్నట్లు కనిపిస్తోంది. సుమారు 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో, కాంగ్రెస్ దూతల మాట ముచ్చట పూర్తయిందంటున్నారు. మరో వారం రోజుల్లో ఈ ఫిరాయింపుల పర్వం పూర్తయ్యే అవకాశాలున్నాయంటున్నారు.

అయితే మరికొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మాత్రం టీడీపీ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఏపీలో టీడీపీ అధికారంలో ఉండటం, టీడీపీ బలంపైనే కేంద్రంలో బీజేపీ సర్కారు మనుగడ సాగిస్తున్న నేపథ్యంలో.. టీడీపీలో చేరడమే మంచిదన్న అభిప్రాయం హైదరాబాద్, రంగారెడ్డి బీఆర్ఎస్ నేతల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఒక మాజీ ఎమ్మెల్యే ఒకరు చంద్రబాబు అపాయింట్‌మెంట్ కోసం, ఇప్పటికే సంకేతాలు పంపించినట్లు సమాచారం.



> కాలం కర్మం కలసిరాకపోతే తాడే పామై కరుస్తుంది. అందుకు ఎవరూ మినహాయింపుకాదు.పదేళ్లు తెలంగాణను ఒక సామ్రాజ్యంగా మార్చిన కేసీఆర్, ఇప్పుడు ప్రతికూల పరిణామాలు ఎదుర్కొంటున్నారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కారు దిగి కాంగ్రెస్‌కు జైకొట్టారు. అటు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిదీ అదే దారి. అసలు బీఆర్ఎస్ శాసనసభాపక్షం మొత్తం కాంగ్రెస్‌లో విలీనమయ్యే ప్రమాదం. అందులో కొందరు ఎమ్మెల్యేలు టీడీపీ వైపు చూస్తున్న పరిస్థితి. మొత్తంగా 'కారు'లో కల్లోలం. ❞

బీజేపీలో చేరటం ఇష్టం లేని ఈ ఎమ్మెల్యేలంతా, టీడీపీలో చేరడమే ఉత్తమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు బుధవారం సదరు మాజీ ఎమ్మెల్యేకు చంద్రబాబు అపాయింట్ మెంట్ ఇచ్చినట్లు తాజా సమాచారం. కేసీఆర్ సర్కారులో మంత్రిగా పనిచేసిన ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే, ఆయన అల్లుడు ఈపాటికే చంద్రబాబుతో చర్చించినట్లు తెలుస్తోంది.

ఆయన తనను టీడీపీ అధ్యక్షుడిగా నియమిస్తే, తెలంగాణ పార్టీ వ్యవహారాలు తానే చూసుకుంటానని బాబుకు హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చంద్రబాబు ఏపీలో అధికారుల బదిలీలపై దృష్టి సారించినందున, ఈవారంలో తెలంగాణపై దృష్టి సారిస్తారంటున్నారు.

ప్రస్తుత పరిణామాలు పరిశీలిస్తే.. శాసనసభలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి మినహా ఎవరూ బీఆర్ఎస్‌లో మిగిలే అవకాశాలు కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక సీనియర్ ఎమ్మెల్యే, బీజేపీలో చేరేందుకు ఇప్పటికే ఎంపి బండి సంజయ్‌తో చర్చించినట్లు తెలుస్తోంది.

# జర్నలిస్ట్ రైల్వే పాసుల పునరుద్ధరణకు కృషి చేయాలి

- ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు వినతి

గుంటూరు, మహానాడు:

కరోన సమయంలో రద్దయిన జర్నలిస్టు రైల్వే పాస్‌ల రాయితీ పునరుద్ధరణకు కృషి చేయాలని ఏపీడబ్ల్యూజే ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు.

నరసరావుపేట పార్లమెంట్ సభ్యునిగా రెండవసారి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన లావు కృష్ణదేవరాయలను సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ రాజు చలపతిరావు,ఏకే మోహన్ రావులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లో హైదరాబాద్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదలకు కృషి చేయాలని, ఆ ప్రాంత జర్నలిస్టులు కోరుతున్నారని విజ్ఞప్తి చేశారు. గత ఎనిమిదేళ్ల క్రితం ఒక ఎక్స్‌ప్రెస్ రైలుకు పెదకూరపాడులో స్టాపింగ్ ఇచ్చారు. అయితే టికెట్ ముద్రణ లేక పోవటంతో కౌంటర్లో చేతితో రాసి టిక్కెట్టు ఇచ్చేవారు. గుంటూరు నుండి సత్తెనపల్లికి, పెదకూరపాడుకు చార్జ్ 9 రూపాయలు ఉండటంతో సత్తెనపల్లికి టికెట్ ఇస్తుండటంతో ప్రయాణికులు తగ్గుముఖం పట్టారనే నెపంతో అప్పట్లో స్టాపింగ్ ఎత్తివేశారని చలపతిరావు గుర్తు చేశారు. గడచిన మూడేళ్లలో పల్నాడు జిల్లాలోని మారుమూల గ్రామాలన్నింటికీ బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తృత పరిచేందుకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఎంతగానో కృషి చేశారని అన్నారు.



వెనుకబడ్డ పల్నాడు ప్రాంతానికి బిఎస్ఎన్ఎల్ సేవలను మరింత చేరువ చేసేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విరివిగా సెల్ టవర్లను ఏర్పాటు చేయాలని చలపతిరావు కోరగా,అందుకు ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు సానుకూలంగా స్పందించారు.

## ఇంద్ర కీలాద్రిని సందర్శించిన
# ద్వారకాతిరుమల రావు దంపతులు

ఇంద్రకీలాద్రి,మహానాడు:

రాష్ట్ర పోలీస్ శాఖ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి హెచ్ ద్వారకాతిరుమల రావు దంపతులు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్య నిర్వహణాధికారి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

అనంతరం వీరు మల్లేశ్వర స్వామి వారి ఆలయమునకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు.



# అతి ప్రాచీనమైనది యోగ విద్య

- భూపతి రాజు శ్రీనివాస వర్మ

భీమవరం,మహానాడు:

అతి పురాతనమైన, ప్రాచీనమైన యోగ విద్యను ప్రపంచానికి పరిచయం చేసింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని భారతీయ విద్యా భవన్‌లో జరిగిన యోగ డేలో కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి యోగ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సెప్టెంబర్ లో యోగా దినోత్సవం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదన చేసినప్పుడు జూన్ 21వ తేదీని యోగ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని గుర్తు చేశారు.

దాదాపుగా 175 దేశాలలో ఆనాడు యోగ దినోత్సవాన్ని మిలియన్ల కొద్ది ప్రజలు నిర్వహించారని శ్రీనివాస వర్మ తెలిపారు.

ఆనాటి నుండి ఈనాటి వరకు కూడా మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అన్ని దేశాలలో కూడా యోగా దినోత్సవం ను జరుపుకుంటున్నామని అన్నారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగాకిచ్చే ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. నరేంద్ర మోడీ ఏ దేశంలో ఉన్నప్పటికీ భారత సంస్కృతి సంప్రదాయాన్ని, యోగాని వదలరని అన్నారు.

మానసిక ప్రశాంతతకు మందు లేదని, శరీరానికి మెదడుకు యోగ ద్వారానే కనెక్టివిటీ పెరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ అజిత వేజెండ్ల తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై దాడులు మంచి పద్ధతి కాదు: ముద్రగడ

కిర్లంపూడి, మహానాడు:

ప్రతి పక్షాలపై జన సైనికులతో దాడులు చేయించడం మంచిపద్ధతి కాదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఉద్దేశించి ముద్ర గడ పద్మనాభరెడ్డి వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని తన స్వగృహం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముద్రగడ పలు అంశాలపై స్పందించారు.



కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం జన సేన పార్టీ అడుగుజాడల్లో నడుస్తున్నాయి కనుక, ప్రత్యేక హెూదా స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ కృషి చేయాలనీ, కాపులకు తగిన న్యాయం చేయాలనీ అన్నారు.

అన్నమాట నిలబెట్టుకునేందుకు తన పేరు పద్మనాభ రెడ్డిగా మార్చుకున్నట్లు తెలుపుతూ, జన సైనికులతో నామీద బూతులతో దాడులు చేయించడం, మంచి పద్ధతి కాదనీ,పవన్ కళ్యాణ్ జన సైనికులకు ఇది మంచి పద్ధతి కాదు అని ఆదేశాలు జారీ చేయాలి అన్నారు.

లేదంటే నా కుటుంబాన్ని మీ జనసైనికుల చేత దాడులు చేయించి మమ్మల్ని చంపేయండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదనీ, రాజకీయాల్లో ఇటువంటి దాడులు చేయడం నా రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడ లేదనీ, ప్రతిపక్షాలపై దాడులు జరగకుండా పవన్ కళ్యాణ్ టిడిపి పార్టీకి తగు సూచనలు చేయాలి అని ఆయన అన్నారు.

# నోరులేని ఈవీఎంలను నిందిస్తారా?

- ముందు మీ నోరు శుభ్రం చేసుకొని అనుమానాలు నివృతి చేసుకోండి
- ఆ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఈ నోరు ఏమైంది?

జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీకి ఊహించని, ఊహకందని,కోలుకోలేని, కలలో కూడా అనుకోలేని రిజల్ట్స్ ప్రజలు ఇచ్చారు. WHY NOT 175 కు సరైన సమాధానం ఇచ్చారు.

వైఎస్సార్సీపీ పార్టీ నాయకుడు రెండు లక్షల డెబ్బై వేల కోట్లు ప్రజలకు వివిధ పథకాల కింద పంచితే ఆ డబ్బు తీసుకున్న అవ్వ, తాతలు ఓట్లు ఏమయ్యాయో, అక్క, చెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో, రైతన్నల ఓట్లు ఏమయ్యాయోనని చెప్పనలివి గాని, వారిని చూడటానికే ఇబ్బంది పడే విధంగా ముఖకవళికలు పెట్టుకొని, రాబోయే,జరగబోయేపరిస్థితులు ఏ విధంగా ఉంటాయో, ఏ గతి పట్టవలసి వస్తుందోనని మననం చేసుకుంటూ, పడబోయే వ్యక్తిగత ఇబ్బందులు బయటకు చెప్పుకోలేక, 5 సంవత్సరాలు ఎంతసేపట్లో వస్తుందిలే. తిరిగి మనమే అధికారంలోకి వస్తామని, వారి నాయకులకు సమాధానాలు చెప్పుకుంటున్నారు.

ఏ పార్టీ వారైనా వారి నాయకులను బుజ్జగించుకోవడం, సమాధాన పరుచుకోవడం, కార్యకర్తలు, నాయకులు చేజారి పోకుండా కాపాడుకోవడం కచ్చితంగా నాయకుడు చేయవలసిన పనే.

కానీ జగన్మోహన్ రెడ్డి డబ్బు ఇచ్చాను కాబట్టి, నాకే ఓట్లేస్తారని ఒక భ్రమ తప్ప, అదే అభివృద్ధి, అదే సంక్షేమం, అదేరాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకు పోతుంది అని పిచ్చి భ్రమలో ఇప్పటికీ ఉన్నట్టుగా అర్థమవుతుంది.

మొదటగా మీరు ఇచ్చిన డబ్బు మీది కాదని గ్రహించండి. ఆ డబ్బు ఆ ప్రజలదేనని, మీరు యాష్ట పోతున్న ప్రజలందరూ గ్రహించారు. మీరు అనుకున్నట్టుగా సంక్షేమ పథకాలకే ఓటు వేసే పనైతే, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన వారు, మీ కంటే ఎక్కువ ఇస్తామని, ఇచ్చుటకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మరి దీనినేమంటారు? దీనికి ఏం సమాధానం చెబుతారు?

ప్రజలు ఓట్లు వేసేది రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని, వారి తరాలు బాగుపడాలని, వారంతా ప్రశాంతంగా జీవనం సాగించాలని. అవినీతి పాలనలేని, నిజాయితీగా పరిపాలించే వారిని, చట్టబద్ధ పాలన అందించే వారిని గెలిపిస్తారు తప్ప, అధికారాన్ని అడ్డం పెట్టుకొని రౌడీ రాజకీయం చేసే వారిని కోరు కోరు. మీరు గతంలో ఇచ్చిన డబ్బు కంటే డబల్‌గా ఇచ్చిన కూడా ఇదే పంథా కొనసాగుతుంది.

ఓడిపోయిన ప్రతి పార్టీ (బిజెపి తప్ప) నోరు లేని ఈవీఎంలను నిందిస్తుంటారు. 2019 ఎన్నికల్లో ఇదే కాంగ్రెస్ పార్టీ, ఇదే తెలుగుదేశం పార్టీ ఈవీఎంలలో ఏదో మోసం జరిగిందని, పత్రికలకెక్కిన విషయం మనం మర్చిపోలేదు. సహజంగానే నింద బిజెపి మీద వేస్తారు. అదే ఎన్నికల్లో అందరూ ఊహించినట్టుగా బిజెపికి 350, ఎన్డీఏ కు 400 వచ్చి ఉంటే, ప్రపంచంలో ఉన్న భారత వ్యతిరేకులంతా ఈ రాహుల్ గాంధీకి వంత పాడేవారు.

ఇప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి ఈవీఎంలను నిందిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పాట పాడుతున్నాడు. దీనిని బట్టి రాబోవు రోజుల్లో వైఎస్సార్సీపీ ఇండి అసోసియేషన్‌లో కలిసిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ ఏం చేద్దాం. సాక్షాలు లేవు అని.. నిజంగానే ఈవీఎంలలో మోసం జరిగినట్టుగా ప్రజలకు అనుమానాలు కలుగ చేస్తున్నారు.




జగన్మోహన్ రెడ్డికి 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల గురించి అనుమానం రాలేదేమో! ఇప్పుడు వారి పార్టీ నాయకుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి (ధర్మవరంలో మా పార్టీ నాయకుడి మీద ఓడిపోయినవారు) భారత దేశమంటే విషం వెళ్లగక్కిన WIRE కథనాలు ఏవో చూపిస్తూ, లెక్కలేసి ఈవీఎంలలో పొరపాటు జరిగిందని చెబుతున్నారు.

ఈ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఈ రాజ్యాంగ కల్పించింది. గతంలో కూడా కమ్యూనిస్టులు,కాంగ్రెస్లు, ఈ వైర్ లాంటి పత్రికలు కథనాలు రాసి, చివరకు కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టు కెళ్ళి ఛాలెంజ్ చేస్తే .. ఒక్కరు ముందుకు రాకుండా తేల్చకుండా, వారి అనుమానాలు నివృతి చేసుకోకుండా, దొంగకు తేలు కుట్టినట్టుగా ఉండిపోయారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ మతిభ్రమించినట్టుగా, పిల్ల చేష్టలుగా, రాజకీయలతో ముడిపడిన, సంబంధించిన మాట మాట్లాడేటప్పుడు, దాని సీరియస్ నెస్ లేకుండా 54 సంవత్సరాల వయసులో టీ షర్ట్ వేసుకొని, తెలిసి తెలియని మనిషి మాట్లాడినట్టుగా మాట్లాడుతున్నాడు. యూపీఏ 2 అధికారంలో ఉన్నప్పుడు క్యాబినెట్ తీర్మాన ప్రతులను, అందరి ముందే బహిరంగంగా చించివేసిన ఘనత ఈ రాహుల్ గాంధీది.

ఈ కాంగ్రెస్ పార్టీకి నిజంగా ఈవీఎంల మీద అనుమానం ఉంటే.. వారు గెలిచిన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల ఎన్నికలు జరిగినప్పుడు, వారు ఎందుకు ఈవీఎంల ప్రస్తావన తీసుకురాలేదు?

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన 99 సీట్లకు రాజీనామా చేసి, కచ్చితంగా ఎలక్షన్ కమిషన్‌ని తిరిగి బ్యాలెట్ పత్రాల ద్వారా ఎన్నికలు పెట్టమని అడిగే ధైర్యం, తెగువ ఉంటే.. సీరియస్‌గా దాని మీద దృష్టి పెట్టండి. జీవితంలో ఇంక మీరు, మీ పార్టీ ఈవీఎంల గురించి మాట్లాడకుండా రిజల్ట్స్ వస్తాయి. అప్పుడన్న మీ నోర్లు మూతపడతాయేమో! మీకు నిజాయితీ ఉంటే సిద్ధపడండి. పిల్ల చేష్టలుగా మాట్లాడి దేశం పరువు తీయకండి.

- కరణం భాస్కర్
రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు
7386128877.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారంల 20, జూన్ 2024

## భూవివాదంలో వ్యక్తిపై దాడి




**ముమ్మిడివరం,జూన్ 21:మహానాడు:**
డా.బి.ఆర్.అంభేద్కర్ కోనసీమ జిల్లా. ముమ్మిడివరం నియోజక వర్గంలో దారి కాచి టిడిపి కార్యకర్త పై వైసిపి కార్యకర్తలు రాడ్లతో దాడి ,హత్యాయత్నంకు ప్రయత్నించారు.

భూ వివాదం నేపథ్యంలో దాడి జరిగిందన్నారు. ఆర్.ఎం.పి. వైద్యుడుగా విధులు నిర్వహిస్తున్న టిడిపి కార్యకర్త దొంగ సత్యనారాయణ తన విధులు ముగించుకుని రాత్రి ఇంటికి వెళుతుండగా కొత్త కాలువ సెంటర్ లో జాతీయ రహదారిపై దాడి చేసిన వైకాపా కార్యకర్త కొప్పిశెట్టి వెంకటేష్ (బాబి) మరో ముగ్గురు

తలపై రాడ్ తో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ సత్యనారాయణ, దాడి చేస్తున్న సమయంలో వారినుంచి తప్పించుకుని పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నానన్న బాధితుడు.

కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు రావడంతో దుండగులు పారి పోవడంతో క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు.

నాలుగు సంవత్సరాల క్రితం వైకాపా కార్యకర్త బాబి తల్లి దగ్గర ఎనిమిది కుంచాల చెరువును కొనుగోలు చేసిన సత్యనారాయణ.

ఆ చెరువును తిరిగి తనకు అమ్మాలని గత కొన్నాళ్లుగా ఒత్తిడి చేస్తున్న బాబి అమ్మకానికి ఒప్పుకోకపోవడంతో కొన్నాళ్లుగా తనపై కక్ష పెంచుకుని బాబి దాడికి పాల్పడ్డాడని తెలిపిన బాధితుడు సత్యనారాయణ పోలీసులు కు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ముమ్మిడివరం పోలీసులు.

## విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం

- **ఏపిసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి.**

**విజయవాడ,మహానాడు:**
డాక్టర్లు అవుదామని ఆశపడ్డ 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం ఆడుతోంది అంటూ ఏపిసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు.

ఎన్ టి ఎ ప్రతిష్టను దిగజార్చేలా యు జి సి ఎన్ ఈ టి పేపర్ లీక్ స్కాం జరిగిందనే ఆధారాలు బయటపడినా, విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షమాపణ చెప్పలేదనీ, పరీక్షకు ఆలస్యంగా వస్తే గ్రేస్ మార్కులు ఎలా ఇస్తారు, రెండు నిమిషాలు అదనపు సమయం ఇవ్వొచ్చు అన్నారు.

గత రెండు సంవత్సరాల్లో ఒక్కరికో ఇద్దరికో టాప్ మార్కులు వచ్చేవి. కానీ ఈ సంవత్సరం పేపర్ లీక్ వల్ల 60 మందికి టాప్ మార్కులు వచ్చాయి. 3లక్షల మంది పరీక్ష రాశారు కాబట్టే 60 మంది టాప్ వచ్చారని ఎన్ టి ఎ చెప్పడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఎన్‌టిఎ ఫలితాలు కావాలనే ఎన్నికల సమయంలో విడుదల చేశారనీ, ఇన్ని అవకతవకలు జరిగినా ఇంతవరకు ఎన్ టి ఎ మీద చర్యలు ఎందుకు తీసుకోలేదు అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనే పేపర్ లీక్ అవడం గమనించవలసిన విషయం అని తెలిపారు. ప్రధాని మోదీ జపం చేసేందుకే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారా అంటూ, పేపర్ లీకేజీపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు.

పరీక్ష వ్రాసిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుంటే చంద్రబాబు, జగన్ పేపర్ లీకేజీపై ఎందుకు స్పందించలేదనీ, వీరిద్దరూ బీజేపీ తొత్తు పార్టీలనీ నిరూపించుకుంటున్నారా అని ఘాటుగా స్పందించారు.



రాష్ట్ర ప్రత్యేక హోదాతో సహా అన్ని హామీలపై టీడీపీ, వైసీపీ బీజేపీని ఎందుకు ప్రశ్నించలేదు అంటూ ,ఇప్పుడు నీట్ పేపర్ లీక్ విషయంలో కూడా ఈ రెండు పార్టీలు ఎందుకు స్పందించ లేదు అని అన్నారు. పేపర్ లీక్‌పై వెంటనే సీబీఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలనీ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది అన్నారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ,

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలనీ,ఎన్ టి ఎ ని ప్రక్షాళన చేయాలి అన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అని ఆమె అభిప్రాయపడ్డారు.

## న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది...

- **హరీష్ రావు**

**హైదారాబాద్, మహానాడు:**
గూడెం మహిపాల్ రెడ్డి, వారి తమ్ముడు మధుసూదన్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ప్రతిపక్షాలను వేదించడం సరికాదన్నారు.



పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులు జరిగిన నేపథ్యంలో వారిని పరామర్శించిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష నేతలను, ప్రతిపక్ష శాసనసభ్యులను టార్గెట్ చేసి వేధిస్తున్నాయి అన్నారు. మహిపాల్ రెడ్డి నివాసంలో కనీసం డబ్బు, బంగారం కానీ అక్రమంగా దొరకలేదు.

ప్రతిదీ ఐటీ రిటర్న్స్‌తో సహా పక్కా వివరాలతో స్పష్టంగా ఉన్నాయి. ఒక్క తప్పు కూడా లేదు. అయినా ఎందుకు దాడులు చేస్తున్నట్లు అని ప్రశ్నించారు.

ప్రతిపక్ష శాసనసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం లొంగదీసుకోడానికి ఈ దాడులు చేయిస్తున్నాయని అన్నారు.

రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ప్రతిపక్ష శాసనసభ్యులను పార్టీలోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తోందనీ, కేంద్ర ప్రభుత్వం కూడా అదే పనిచేస్తోంది అని ఎద్దేవా చేశారు.

నీట్ ప్రశ్నపత్రం లీకైతే కేంద్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు? అధికార పక్షానికి ఒక నీతి, ప్రతిపక్షాలకు ఒక నీతినా? అని ప్రశ్నించారు.

24 లక్షమంది విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు.

బీహార్, గుజరాత్‌లలో పరీక్షకు రెండురోజుల ముందు పేపర్ లీకై పత్రాలను అంగట్లో సరుకులా లక్షలకు అమ్ముకుంటుంటే ఈడీ, ఐటీ ఎందుకు దాడులు చేయడం లేదు?

అక్కడ మనీల్యాండరింగ్ కనిపిచం లేదా అన్నారు. అక్కడ అధికారులపై, పరీక్షలు జరిపిన ఎన్టీపై ఎందుకు దాడులు జర పడం లేదు అని ప్రశ్నించారు. ఏదో రకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించబోమని, పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దుచేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పి అందుకు విరుద్ధంగా పనిచేస్తోందన్నారు.

మా కదలికలను ఇంటెలిజెన్స్ ద్వారా, ఫోన్ల ద్వారా నిఘా పెడుతూ టార్గెట్ చేస్తున్నారనీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటి చుట్టూ తిరుగుతూ, మాట వినకపోతే కేసులు, దాడులతో బెదిరిస్తున్నారనీ,

ప్రజలు అధికారం ఇచ్చింది హామీలను అమలు చేయడానికి, ప్రతిపక్షాలను వేధించడానికి కాదు అని సూచించారు.

మహిపాల్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఈడీ అధికారులకు పూర్తిగా సహకరించారు. బీరువాల తాళాలు, పేపర్లు ఇచ్చారు. వారు ఎలాంటి తప్పు చేయలేదు. ఈడి కి ఏలాంటి ఆస్తులు దొరకలేదు. అయినా ఇంట్లో ఉన్న పసిపిల్లలు కూడా ఏడ్చేలా ఈడీ అధికారులు వేధించారన్నారు. న్యాయ వ్యవస్థపై మాకు నమ్మకం ఉంది. ధర్మం గెలుస్తుంది, న్యాయం గెలుస్తుంది అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## లక్ష్మణ రేఖ దాటిన గంటా!?



భోగాది వేంకట రాయుడు

భీమిలి నుంచి టీడీపీ టికెట్ పై గెలిచిన గంటా శ్రీనివాసరావు, ఋషికొండ ప్యాలెస్ ను ఒక్కసారిగా వార్తల లోకి తీసుకురావడం ద్వారా "లక్ష్మణ రేఖ " దాటారనే అభిప్రాయం టీడీపీ వర్గాలలో వ్యక్తమవుతున్నది. జాతీయ మీడియాలో సైతం ఈ ప్యాలెస్ విశేషాలు విస్తృతంగా ప్రసారం అయ్యాయి.

ఇంత మైలేజ్ ఒక ఎంఎల్ఏ కి రావడంతో ప్రభుత్వ పెద్దలు కు ఎంబరాస్సింగ్ పరిస్థితి ఎదురైందని అంటున్నారు. నిజానికి, ఈ ఋషికొండ ప్యాలెస్ అంశాన్ని ఎలా డీల్ చెయ్యాలి అనే విషయమై చంద్రబాబు / పవన్ ఇంకా ఒక ఆలోచనకు రాలేదని టీడీపీ వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వానికి (అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు) రావలసిన క్రెడిట్ అంతా ఓ ఎంఎల్ఏ కొట్టేసిన తరువాత ఇక ముఖ్యమంత్రి గానీ / ఉప ముఖ్యమంత్రి గానీ ఋషికొండ వెళ్లి చేసేది కానీ, చూసేది కానీ ఏమీ ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



తనకు మంత్రి పదవి ఇవ్వనందుకు, చంద్రబాబుకు కావాలనే గంటా శ్రీనివాసరావు షాక్ ట్రీట్మెంట్ ఇచ్చారా అనే కోణంలోనూ కొన్ని రాజకీయ వర్గాలలో చర్చ సాగుతోంది.

దీనితో, చంద్రబాబు ప్రయారిటీలలో నుంచి ఋషి కొండ పక్కకు జరిగింది. బహుశా, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ప్రభుత్వం తరపున ఈ ప్యాలెస్‌ను సందర్శించవచ్చు. అప్పుడు కూడా మీడియాకు చూపించడానికి అందులో ఏమీ కొత్తగా లేదు. కాకపోతే, దానిని ఏమి చేయాలనే విషయం దుర్గేష్ రివ్యూ చేయవచ్చు.





సినిమా షూటింగ్‌లకు అద్దెకు ఇవ్వడం ద్వారా పర్యాటక శాఖ కొంత ఆదాయం పొందవచ్చు అని వైజాగ్ మీడియా కు చెందిన శశాంక్ మోహన్ అన్నారు.

గంటా శ్రీనివాసరావు మీడియా ను వెంటబెట్టుకు మరీ వెళ్లే ముందు ప్రభుత్వ పెద్దలకు మాట మాత్రంగా కూడా చెప్పలేదని అంటున్నారు.

ప్రభుత్వానికి (అంటే బాబుకు) చెప్పకుండా, పర్యాటక శాఖ మంత్రికి కూడా చెప్పకుండా, దీనినొక జాతీయ స్థాయి మీడియా ఈవెంట్‌గా చేయడం వల్ల ఎదురయ్యే పర్యవసానాలు తెలియనంత అమాయకుడేమీ గంటా శ్రీనివాస రావు కాదు. ఆయనది చాలా క్యాలిక్యులేటెడ్ బ్రెయిన్.

అన్నీ పక్కాగా లెక్కలేసుకునే, గంటా.... చంద్రబాబు కు షాక్ ఇచ్చి ఉంటాడు అని అయన వీర సన్నిహితుడు ఒకరు అన్నారు.



## ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గం యోగా

- **యోగా భారతీయ ఘన వారసత్వ సంపద.**
- **మానసిక వికాసానికి గొప్ప సాధనాలు యోగా, ధ్యానం.**
- **యువతతో పాటు ప్రతిఒక్కరూ ఒత్తిడిని అధిగమించేందుకు వీటిని ఆచరించాలి.**
- **రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**విజయవాడ, మహానాడు:**
ఘన వారసత్వ సంపద యోగా ఆరోగ్య భాగ్యానికి సులువైన మార్గమని రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.

పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంజీ రోడ్డులోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో రాష్ట్ర ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి.

ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా హాజరైన మంత్రి సత్యకుమార్ యాదవ్, అనకాపల్లి నుంచి ఎన్నికైన ఎంపీ సీఎం రమేష్, తిరువూరు, ఎచ్చెర్ల శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, ఎన్.ఈశ్వరరావు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్ ,ఆయుష్ కమిషనర్ డా. ఎస్‌బీ రాజేంద్రకుమార్, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవో డా. జి.లక్ష్మీశ, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ కమిషనర్ స్వప్నిల్ దినకర్




పుండ్కర్, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఊపిరి ఉన్నంత వరకు శరీరం, మనసు దృఢంగా, శక్తివంతం గా ఉండాలంటారు స్వామి వివేకానంద. శరీరంతోపాటు మనసు శక్తివంతం కావాలంటే అందుకు ఏకైక మార్గం యోగా అని పేర్కొన్నారు. ఈ ఏడాది యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని.. తొలుత మనల్ని మనం యోగా ద్వారా శరీరాన్ని, మనసును సంస్కరించుకొని తర్వాత సామాజిక శ్రేయస్సుకు కృషిచేయాలన్న గొప్ప సందేశం ఇందులో ఉందన్నారు.

ప్రధాని దార్శనికతతో యోగాను విశ్వవ్యాప్తం చేశారని, భారతీయ విశిష్ట సంపద ఫలాలు అందరికీ అందించాలనే భావనతో ఆయన చేసిన కృషి వల్ల నేడు 175కు పైగా దేశాలు యోగాను ఆచరిస్తున్నాయని, ఇది 140 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమన్నారు. యోగా, ధ్యానం అనేవి ప్రకృతితో మమేకమై మానసిక వికాసానికి తోడ్పడే గొప్ప సాధనాలని పేర్కొన్నారు. ఆరోగ్యపర, ఒత్తిడి సవాళ్లను ఎదుర్కొనేందుకు ముఖ్యంగా యువత యోగాసనాలను ఆచరించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే యోగా ఔన్నత్యాన్ని వివరించాలన్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఛిద్రమయ్యే పరిస్థితులు రాకుండా ఉండాలంటే యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

### ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా

**- ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు.**

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి యోగా సాధన అవసరమని, ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ఇది తోడ్పడుతుందని పేర్కొన్నారు. మన వారసత్వ సంపద అయిన యోగా ఫలాలను

మనతో పాటు అందరికీ లభించాలనే గొప్ప ఉద్దేశంతో, వసుధైక కుటుంబం అనే భావనతో ప్రధాని యోగాను విశ్వ వ్యాప్తం చేశారన్నారు. శరీరం, మనసు మధ్య సామరస్యం, ఆలోచన, చర్య మధ్య సమతుల్యత ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం స్వంతమవుతుందన్నారు. బీపీ, మధుమేహం వంటి నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)పై విజయం సాధించేందుకు యోగా, ధ్యానం అనేవి గొప్ప మార్గాలని ఎం.టి.కృష్ణబాబు పేర్కొన్నారు.

### దీర్ఘకాలంలో గొప్ప ప్రయోజనాలు : ఎంపీ సీఎం రమేష్.

ఎంపీ సి.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రధాని చొరవ కారణంగా అంతర్జాతీయంగా యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. పైసా ఖర్చు లేకుండా యోగాసనాల అభ్యసన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని స్వంతం చేసుకోవచ్చన్నారు. యూట్యూబ్ వీడియోల్లోని యోగా గురువుల మార్గనిర్దేశనంతో ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే యోగా సాధన చేయొచ్చన్నారు. యోగా సాధనతో దీర్ఘకాలంలో మంచి ఫలితాలు ఉంటాయని. యోగా ఔన్నత్యం గురించి మనం మరో పది మందికి చెప్పాలని ఎంపీ రమేష్ సూచించారు.

### సరైన జీవన మార్గం యోగా : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

కార్యక్రమంలో భాగంగా యోగా విశిష్టతను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వివరించారు. నన్ను నేను ఓ ఆరోగ్యవంతమైన ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుకోవడానికి యోగా సరైన జీవన మార్గమని నమ్ముతున్నాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024

# గంజాయిపై ఉక్కు పాదం మోపండి

**-డిజిపి ద్వారక తిరుమలరావుకు టిడిపి ఎన్నారై టీం లీడర్ లింగమనేని అనిల్ కుమార్ వినతి**

**విజయవాడ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమల రావుని మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఎన్నారై టీడీపీ టీమ్ లీడర్ లింగమనేని అనిల్ కుమార్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి, మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపి, బ్లేడ్ బ్యాచ్ నిర్మూలనకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పి, గత ప్రభుత్వంలో కలిగిన ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఎన్నారై టీడీపీ టీమ్ లీడర్ లింగమనేని అనిల్ కుమార్ కోరారు.






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా సిహెచ్. ద్వారకా తిరుమలరావు ఐపిఎస్. మంగళగిరి డిజిపి ఆఫీసులో బాధ్యతలు స్వీకరించారు.



హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా నిర్వహిస్తున్న బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి మరియు ఇతర మహిళ నాయకులు



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ కొరియా రాయబారి హెచ్.ఈ.చాంగ్ జే-బోక్ బృందం.



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కలిసొచ్చిన 21'

**21 సీట్లు తీసుకుని..**
**21 సీట్లు గెలిచి..**
**21 మంది ఎమ్మెల్యేలతో..**
**21వ తారీఖున**

అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న జనసైనికులు, పవన్ అభిమానులు.

# న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్ఎండీ ఫరూఖ్

**అమరావతి, జూన్ 21, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా జనాబ్ నస్యం మహమ్మద్ ఫరూఖ్ శుక్రవారం పదవీ బాధ్యతలను చేపట్టారు.

రాష్ట్ర సచివాలయం 3వ బ్లాక్‌లో తనకు కేటాయించిన ఛాంబర్ (రూమ్ నెంబర్ 212)లో మధ్యాహ్నం 2 గంటలకు సర్వమత ప్రార్థనలు, ప్రత్యేకంగా నమాజ్ అనంతరం మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి తొలిసారిగా సంతకం చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి జన్ వికాస్ కేంద్రం (పీఎంజేవీకే) వంటి కేంద్ర పథకాల ద్వారా మైనారిటీల కోసం నైపుణ్యాభివృద్ధి విద్య, ఆరోగ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అంశంపై ఉన్నతాధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు.

పీఎంజేవీకే క్రింద 2014-19లో మంజూరైన రూ.643.54 కోట్ల విలువైన 77 ప్రాజెక్టులను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఈ క్రమంలో గత ఐదేళ్లలో ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి పురోగతి లేని కారణంగా జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చి త్వరగా వాటిని పూర్తి చేయాల్సిందిగా మైనార్టీల సంక్షేమ శాఖ కార్య దర్శి కె.హర్షవర్ధన్‌కు సూచించినట్లు తెలిపారు. రాష్ట్రం తరపున కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

రెవెన్యూలో ఉన్న వక్ఫ్ బోర్డును, పాఠశాల విద్యా శాఖలో ఉన్న ఉర్దూ అకాడమీని, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వంటి వాటిని ఏకం చేసి మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ గా నామకరణం చేసిన ప్రక్రియలో తన పాత్రను మంత్రి ఫరూఖ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో మైనారిటీలోని ముస్లింలు, క్రిస్టియన్‌ల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ప్రస్తుతం దర్గాలు, వక్ఫ్ బోర్డుల్లో పలు సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చాయని వాటన్నింటిపై కూలంకషంగా చర్చించి పరిష్కరిస్తామన్నారు. వక్ఫ్ బోర్డుకు కోట్లాది ఆస్తులు ఉన్నాయని వాటిని కాపాడుతామన్నారు. గతంలో ముస్లిం యువత కోసం కర్నూలు, కడపలో కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. ప్రస్తుతం ముస్లిం, మైనారిటీలకు ఉపాధి కల్పించే బాధ్యతను తీసుకుంటామన్నారు. చర్చిల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషిని వివరించారు. హజ్ యాత్రికుల కోసం మంచి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మైనారిటీల ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. గత ప్రభుత్వం ముస్లిం, మైనారిటీ కోసం చేసిందేమీ లేదన్నారు. పెళ్లికానుకతో సహా పలు పథకాలు, సంక్షేమం పేరుతో మభ్య పెట్టిందన్నారు.



విదేశీ విద్య కు డా. ఏపీజే అబ్దుల్ కలాం విదేశీ విద్య గా నామకరణం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రపతిగా ఈ దేశానికి సేవ చేసిన ఆయన పేరును ఈ పథకానికి పెట్టడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే సంబంధిత ఫైల్ ను ముఖ్యమంత్రి అనుమతి కోసం పంపిస్తామన్నారు. గతంలో విదేశీ విద్యకు ఎన్టీఆర్, అంబేద్కర్ వంటి వారి పేర్లు ఉండేవని, గత ప్రభుత్వం ఆయా పేర్లను తొలగించిన విషయాన్ని మంత్రి ఫరూఖ్ గుర్తుచేశారు. మైనార్టీల సంక్షేమం, నాణ్యమైన విద్య అమలు కోసం వందలాది కోట్లు ఖర్చు చేసిన ఘనత తమదే అన్నారు.

న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా తనకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమెల్యేగా, మండలి ఛైర్మన్‌గా, డిప్యూటీ స్పీకర్‌గా, గతంలో, ప్రస్తుతం మంత్రిగా తనకు పలుమార్లు మంచి అవకాశాలు కల్పించినందుకు దివంగత ఎన్టీ రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, లోకేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. 2024లో కూటమి ఘన విజయంపై సంతృప్తి వ్యక్తం చేశారు. తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంత్రిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని రాష్ట్ర న్యాయ శాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి స్పష్టం చేశారు.



రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జనాబ్ నస్యం మహమ్మద్ ఫరూఖ్‌కు న్యాయ, మైనారిటీ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహమ్మద్ నసీర్, మైనారిటీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్షవర్ధన్, న్యాయశాఖ కార్యదర్శి ప్రభాకర్ రావు, వక్ఫ్ బోర్డు సీఈవో అబ్దుల్ ఖాదర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మస్తాన్ వలీ, ఎంహెచ్ పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మౌలానా హుస్సేన్ అహ్మద్, న్యాయ, మైనారిటీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆస్పత్రిలో పర్యటించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- **ఘన చరిత్ర ఉన్న ఉస్మానియా ఆస్పత్రికి చికిత్స చెయ్యాలి.**
- **తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన మెడికల్ ఎడ్యుకేషన్ అందిస్తాం.**
- **జి ఎన్ ఎం హాస్టల్ బిల్డింగ్ త్వరలో కట్టిస్తాం.**

**హైదారాబాద్, మహానాడు:**
రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని చారిత్రాత్మక ఉస్మానియా ఆసుపత్రిలో పర్యటించారు.

ఈ పర్యటనలో 16 కోట్ల 68 లక్షల రూపాయలతో పనులకు ప్రారంభోత్సవం చేయగా,13.97 కోట్ల రూపాయలతో నూతనంగా ఏర్పాటుచేసిన అత్యాధునిక ఎం ఆర్ ఐ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా 2 కోట్ల 16 లక్షల రూపాయలతో నిర్మించిన ఆధునిక కిచెన్ ను,55 లక్షల రూపాయలతో జనరల్ మెడికల్ బ్లాక్ లో ఓపి కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ పర్యటన లో 5 కోట్ల 90 లక్షల రూపాయలతో సంకల్పించిన ఉస్మానియా ఆస్పత్రిలో మార్చురీ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర ఉన్న ఉస్మానియా ఆస్పత్రికి చికిత్స చెయ్యాల్సి ఉందన్నారు.

గత పాలకులకు టీమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పై ఉన్న శ్రద్ధ ఉస్మానియా ఆసుపత్రి పై లేదనీ, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన పై సిఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తామన్నారు. సమస్యలు ఉన్నప్పటికీ ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్, సిబ్బంది మెరుగైన సేవలు అందజేస్తున్నారనీ, ఉస్మానియా ఆస్పత్రి లో 1951 లో



నిర్మించిన జి ఎన్ ఎం నర్సింగ్ కాలేజీ హాస్టల్ భవనాన్ని నిర్మిస్తామన్నారు.

హెల్త్ పాలసీపై కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలిపారు.

ప్రైమరీ, సెకండరీ హెల్త్ విభాగాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ, రాబోయే తరాలు



గుర్తుంచుకునేలా ప్రజా పాలన ఉంటుందన్నారు.ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో అన్ని రేట్స్ రివైస్ చేస్తున్నామనీ, హెల్త్ స్కీమ్స్‌కి సంబంధించిన గ్యాప్స్ ఎక్కడ ఉన్నా వాటిని బలోపేతం చేస్తా మన్నారు.

పేదలకు ప్రమాణాలతో కూడిన విద్య మెరుగైన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ బాధ్యత అంటూ కొత్త బిల్డింగ్ కట్టడం, కట్టకపోవడం అనే ప్రశ్నే లేదనీ, కొత్త సెక్రటేరియట్ కట్టడం పెద్ద పెద్ద విగ్రహాలు పెట్టడం కాదనీ, పేద వారికి మెరుగైన వైద్యం అందించాలనే తపన ఉండాలన్నారు.విజన్ ఉండాలి.

ఉస్మానియా అంటే హైద్రాబాద్‌కి షాన్ అనీ, ఉస్మానియా ఆస్పత్రిని కాపాడుకోవాలన్నారు.

పరిపాలనలో కావలసినది అహంకారం కాదనీ ప్రజాపాలన అనేది గుర్తుకు రావాలనీ ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్,ఎం ఎల్ సి లు ప్రభాకర్, వాణిదేవి, స్థానిక శాసనసభ్యులు రాజాసింగ్, స్థానిక కార్పొరేటర్ శంకర్ యాదవ్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేందర్ లు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం

**గళ్ళా మాధవి**

**గుంటూరు, మహానాడు:**
యోగాతో పొందే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచడమే యోగా దినోత్సవ లక్ష్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

శుక్రవారం గుంటూరు బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని బీజేపీ నగర అధ్యక్షులు వనమా నరేంద్ర నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదు. శ్వాస వ్యాయామాలు కూడా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించడానికి సహాయపడతాయి.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి వల్లే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. అన్ని రోగాలకు పరిష్కారం యోగా అని, చిన్నా పెద్ద తేడా లేకుండా క్రమం తప్పకుండా యోగా చేయాలన్నారు. మన శ్రేయస్సుతో పాటు సమాజ శ్రేయస్సు అనే నినాదంతో యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.

యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.



6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024



## దుర్గమ్మను దర్శించుకున్న పెమ్మసాని దంపతులు

**గుంటూరు,మహానాడు:**
ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్న తర్వాత గుంటూరుకు వచ్చి, తొలిసారిగా అమ్మవారిని దర్శించుకున్నాను. అందరి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా ముందుకు నడవగలిగాను. అందుకే ప్రమాణ



స్వీకారం చేసి మళ్ళీ అమ్మను దర్శించుకున్నానని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్



పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుతీరి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని పెమ్మసాని దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు దేవాలయ సత్కారంతో పాటు ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో రామారావు, కృష్ణా జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితర దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం...

- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ పవన్ కల్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం
- పవన్ కల్యాణ్ లాంటి విప్లవ భావాలున్న నాయకులు అరుదుగా ఉంటారు
- పవన్ కల్యాణ్ చేసే ప్రతీ ఆలోచన, ప్రజల కోసమే
- వైసీపీ దుర్మార్గాలను ఎదుర్కోవటం మామూలు విషయం కాదు
- జనసైనికుల, వీరమహిళల పోరాటం స్ఫూర్తి దాయకం
- దేశానికి మోదీ,రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని పవన్ కల్యాణ్ భావించారు
- కూటమిని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు
- జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

**మహానాడు:**
జనసేన పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ పవన్ కల్యాణ్ మనసులో ప్రత్యేక స్థానం ఉంటుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి శుక్రవారం నాగబాబుని ప్రత్యేకంగా కలిశారు.

గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ చేసిన పోరాటాలు, ప్రజా సమస్యలపై అవలంభించిన విధానాలపై సుమారు అరగంటకు పైగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ లాంటి విప్లవ భావాలున్న నాయకులు అరుదుగా ఉంటారన్నారు. పవన్ కల్యాణ్ ప్రతీ ఆలోచన, ప్రతీ అడుగు సమాజం, దేశం చుట్టూ తిరుగుతాయని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ చూపిన బాటలో నడవటం అందరికీ గర్వకారణంగా ఉందంటూ పేర్కొన్నారు. వైసీపీ దుర్మార్గాలను, దాష్టీకాలను ఎదురుకోవటం సామాన్యమైన విషయం కాదన్నారు. పవన్ కల్యాణ్ చేసిన ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యులైన జనసైనికులను, వీరమహిళలను ప్రజలెప్పటికీ మరచిపోరన్నారు. పవన్ కల్యాణ్ ఏం చేసినా , ఎలాంటి వ్యూహం పన్నినా అది అంతిమంగా అందులో ప్రజా శ్రేయస్సు దాగుంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశానికి మోదీ, రాష్ట్రానికి



చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని పవన్ కల్యాణ్ భావించారన్నారు. పవన్ కల్యాణ్ త్యాగాలను, ఉన్నతమైన, విశాలమైన భావాలను ప్రజలు అర్థం చేసుకున్నారనీ అందుకే కూటమికి చారిత్రాత్మక విజయాన్ని ప్రజలు అందించారని హర్షం వ్యక్తం చేశారు.

కూటమి నేతృత్వంలో ప్రజారంజక పాలన ఎలా ఉంటుందో ప్రజలు చూడబోతున్నారన్నారు. మెగాఫ్యామిలీని అభిమానిస్తూ మూడు దశాబ్దాలుగా తమతో నడుస్తున్న అభిమానులను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని నాగబాబు అన్నారు.

ఈ సందర్భంగా పార్టీ కోసం బాగా కష్టపడుతున్నావంటూ నాగబాబు ఆళ్ళ హరిని భుజం తట్టి అభినందించారు.

## రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి

- టిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కితాబు

**హైదరాబాద్, జూన్ 21 మహానాడు:**
రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరుగుతున్న పరిణామాలను గమనించిన పిమ్మట నేను వారిని మా ఇంటికి మనఃస్ఫూర్తిగా ఆహ్వానించాననీ పోచారం అన్నారు.

రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి, రైతు సంక్షేమంతో పాటుగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం వారు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజా ఆమోదయోగ్యమైననీ అని అన్నారు.



తాను స్వయంగా రైతుననీ,రైతుల కష్టసుఖాలు తనకు తెలుసనీ, అందుకే రేవంత్ రెడ్డి రైతాంగానికి చేస్తున్న మంచి కార్యక్రమాలకు అండగా ఉండాలని ఆలోచించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా చేస్తున్న పనులను గమనిస్తూ, చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.కొత్త ప్రభుత్వంలో సమస్యలు సహజం, అయినప్పటికీ చిన్న వయ



సులోనే రేవంత్ రెడ్డి ధైర్యంతో వాటిని అధిగమించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళుతున్నారు. వారిని, రాష్ట్ర మంత్రి వర్గాన్ని అభినందిస్తున్నానన్నారు. మంచి ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీలోకి రావాలనే నిర్ణయం తాను తీసుకున్నానన్నారు. తన జీవితంలో రాజకీయంగా ఆశించడానికి ఏమి లేదనీ, ఆశించేది రైతుల సంక్షేమం ఆశిస్తున్నానని అన్నారు.

నా రాజకీయ జీవితంలో ఎక్కువగా రైతులతో సంబంధం ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి, సహకార వ్యవసాయ బ్యాంకు చైర్మన్‌గా చేశాను. నా రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది. తరువాత టిడిపి, టిఆర్‌యస్‌లలో పనిచేశాను. ఇప్పుడు చివ రకు మళ్ళీ కాంగ్రెస్‌లోకి వచ్చాను. రేవంత్ రెడ్డికి ఇంకా ఇరవై ఏళ్ళు రాష్ట్రానికి నాయకత్వం వహించే సామర్థ్యం ఉన్నదన్నారు. రేవంత్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు మెచ్చి నాకు వ్యక్తిగతంగా నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని, వారి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయం తీసుకున్నామంటూ రాష్ట్ర ప్రగతికి చేదోడు వాదోడుగా ఉంటూ రైతుల సంక్షేమం కోసం అందరం సమిష్టిగా కృషి చేస్తాం అని ఆయన అన్నారు.

## రేవంత్ రెడ్డి జమానాలో దిగజారిన శాంతిభద్రతలు

- చెంచు మహిళపై అత్యాచారం జరిగినా సీఎం స్పందించక పోవడం దురదృష్టకరం.
- పాలమూరు బిడ్డనని మాయ మాటలు చెప్పిన రేవంత్ రెడ్డి .
- స్వంత జిల్లాలోనే అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నా చోద్యం చూస్తున్నారు .
- రాష్ట్రాన్ని గూండాలు, రౌడీల రాజ్యంగా మార్చాలని చూస్తున్నారు.
- ప్రశ్నిస్తే కేసులు పెట్టాలని చూస్తున్నారు.
- టిఆర్ఎస్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**హైదారాబాద్,జూన్ 21 మహానాడు:**
కొల్లాపూర్ నియోజకవర్గంలో శాంతి భద్రతలు దిగజారిపోయాయనీ వరసగా జరుగుతున్న సంఘటనలు పోలీసుల పై విశ్వాసం సన్నగిల్లేలా చేస్తున్నాయనీ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.

తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీరం హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చెంచు మహిళపై అత్యాచారం ఘటనలో బండి శివ అనే వ్యక్తి ప్రమేయం ఉన్నా చర్యలు తీసుకోవడం లేదనీ,తక్షణమే బాధిత మహిళకు 50 లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలనీ అన్నారు.

మరో ఘటనలో కొల్లాపూర్ పోలీసు స్టేషన్‌లోనే మహిళ విషం తీసుకుని చనిపోయింది.పోలీసు స్టేషన్ లో సీసీ కెమెరా లు పని చేయడం లేదంటున్నారనీ పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధ్యులైన స్థానిక పోలీసుల పై చర్యలు తీసుకోవాలనీ బీ ఆర్ ఎస్ నేత డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

రాష్ట్రంలో హోం ,విద్య శాఖలకు ప్రత్యేక మంత్రులు లేకపోవడం దురదృష్టకరమనీ, సీఎం దగ్గరే ఈ శాఖలు ఉన్నా ఆ రెండు శాఖల్లో జరుగకూడని ఘటనలు జరుగుతున్నాయనీ,

రాష్ట్రాన్ని వల్లకాడు చేయాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

చెంచు మహిళపై వారం రోజుల పాటు అత్యాచారం జరుగుతున్నా పోలీసు వ్యవస్థ ఏం చేస్తున్నట్లు, పోలీసు స్టేషన్‌లో మహిళ కు రక్షణ లేక పోతే ఎలా, శ్రీదర్ రెడ్డి హత్య జరిగి నలభై రోజులు అవుతున్నా, దోషులను ఎందుకు పట్టుకోలేదు,ఇంత మంది పోలీసులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు.

హైదరాబాద్‌లో 24 గంటల్లో ఐదు హత్యలు జరిగాయనీ, మెదక్‌లో మత కల్లోలాలు జరిగినా పోలీసులు చోద్యం చూశారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల వైఫల్యం కొటొచ్చినట్టు కనిపిస్తోందనీ, పోలీసులు సోషల్ మీడియా లో పోస్టులు పెట్టిన వారి పై కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారా అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి హోం శాఖను తన దగ్గర పెట్టుకుని ఏం లాభం అంటూ, సీఎం అసలు శాంతి భద్రతలపై రివ్యూ చేస్తున్నారా లేదా ,సీసీఎస్ లో పోలీసులు ఏసీబి కి పట్టుబడుతున్న దౌర్భాగ్య పరిస్థితి ఉంది.

కేసీఆర్ హయంలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉందనీ,16 లక్షలు సీసీ కెమెరాలను, ఆధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు.

శాంతి భద్రతల్లో వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి ని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేయాలనీ కాంగ్రెస్ హై కమాండ్ ను డిమాండ్ చేస్తున్నామన్నారు.

నయీమ్ ముఠా ఆనవాళ్లు మళ్లీ కనిపిస్తున్నాయనీ,నాగర్ కర్నూల్ డిఎస్‌పిని తక్షణమే విధుల నుంచి తప్పించాలనీ, రాష్ట్రంలో హోంమంత్రి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.

అడుగంటి పోతున్న శాంతి భద్రతల పై బీ ఆర్ ఎస్ పక్షాన



పోరాడతామన్నారు.

భూపాల పల్లిలో ఎస్ ఐ దాష్టీకం ,సుల్తానా బాద్ లో మైనర్ బాలిక పై అత్యాచారం ప్రభుత్వ వైఫల్యాలే అని అన్నారు.

ఇప్పటికైనా శాంతి భద్రతలను పరిరక్షించాలన్నారు.

సీఎం రేవంత్ పేగులు మెడలో వేసుకుంటాం అనే డైలాగులు తప్ప శాంతి భద్రతల మీద ధ్యాస పెట్టడం లేదన్నారు.

సమస్య అంతా సీఎం నిర్లక్ష ధోరణి తోనే ఉందన్నారు.

సంచలన ఘటనలు జరిగినా రేవంత్ నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నారనీ, ఏ సీఎం గతంలో ఇలా వ్యవహరించలేదనీ,రాష్ట్రం శాంతియుతంగా ఉండటం సీఎం కు ఇష్టం లేదా అని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నా సీఎం దృష్టి రాజకీయాలపైనే ఉంది.. వేరే పార్టి నేతలను కాంగ్రెస్ లో చేర్చుకోవడం పైనే రేవంత్‌కు శ్రద్ధ ఉంది అన్నారు.

మూడు చింతలపల్లిలో చెంచు మహిళపై జరిగిన అత్యాచార ఘటనను సీఎం సీరియస్‌గా స్పందించాలనీ,బాధిత మహిళా కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలన్నారు.

శాంతి భద్రతలపై సీఎం రాజీపడితే మేము చూస్తూ ఊరుకోమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు ,బీరం హర్షవర్షన్ రెడ్డి, బీఆర్ఎస్ నేత డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం సిగ్గుపడాలి

- టిఆర్ఎస్ సీనియర్ నేత బాజిరెడ్డి గోవర్ధన్

**హైదారాబాద్, జూన్ 21 మహానాడు:**
బీ ఆర్ ఎస్ సీనియర్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ స్పీకర్ పోచారంపై శ్రీనివాస్ రెడ్డి ఫైర్ అయ్యారు. పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన గతంలో మాట్లాడిన మాటలు వింటుంటే మాకే సిగ్గేస్తుందన్నారు.

వ్యవసాయ, రైతాంగం అంశాల్లో రేవంత్ రెడ్డి అనేక సంస్కరణలు చేస్తున్నట్టు చెప్పటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందనీ,రేవంత్ రెడ్డి రాష్ట్రానికి చేసిన ద్రోహం తెలిసి కూడా పోచారం పార్టీ మారారంటే కొద్దిగానైనా సిగ్గు ఉండాలి అన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి, స్పీకర్‌గా అవకాశం ఇచ్చిన కేసిఆర్‌ను వదలి నీళ్ళు, కరెంట్, రైతు బంధు ఇచ్చిన వ్యక్తి కేసిఆర్‌ను చూసి కూడా పార్టీ మారటం ఏంటి? కరెంట్ ఇవ్వలేని, రైతు బంధు ఇవ్వలేని, నీళ్ళు ఇవ్వలేని రేవంత్ రెడ్డి పంచన చేరాడు. వృద్ధాప్యంలో వచ్చిన నువ్వు ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ ఎందుకు మారావు అన్నారు.




పార్లమెంట్ ఎన్నికల్లో నిన్ను నీ కొడుకు ను దండు పాల్యం బ్యాచ్ అన్నాడు రేవంత్ రెడ్డి.మా జిల్లాలో మరో డీఎస్ లాగా తయారయ్యాడు.నీకు గౌరవం అనేది ఉంటే పార్టీకి రాజీనామా చేసి మళ్ళీ గెలువు అని ఎద్దేవా చేశారు.

నీలాంటి వాళ్ళుపార్టీ మారటం వల్ల బీ ఆర్ ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదు.

కేసిఆర్ ఏం తక్కువ చేశాడు,అన్ని పదవులు ఇచ్చాడు. భావి తరాలకు ఏం మెసేజ్ ఇస్తున్నావు.. ఈ వయస్సులో కృష్ణ రామ అంటూ మనుమరాలుతో ఆడుకోకుండా ఏం బుద్ది నీకు ఇప్పుడు అని పోచారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024

# సీఐఎస్ఎఫ్ ఆధీనంలోకి విజయవాడ విమానాశ్రయం

**విజయవాడ జూన్21 మహానాడు:**

గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం భద్రతను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సి ఐ ఎస్ ఎఫ్) తీసుకోనుంది.

ఈ మేరకు తాజాగా ఎయిర్ పోర్టు అథారిటీ డీజీపీకి లేఖ రాసింది. జులై 2 నుంచి సీఐఎస్ఎఫ్ ఆధీనంలోకి విమానాశ్రయం భద్రత వెళ్తుందని లేఖలో పేర్కొంది.

సీఐఎస్ఎఫ్ ఆధీనం లోకి వచ్చిన వెంటనే అక్కడ భద్రతా విధుల్లో ఉన్న రాష్ట్ర ఎస్పీఎఫ్ విభాగాన్ని ఉపసంహరించాలని ఏఏఐ లేఖలో స్పష్టం చేసింది.






## కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా
# కలిసిన ఎమ్మెల్యే గల్లా మాధవి

**గుంటూరు, మహానాడు:**

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి. కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పదవీ బాధ్యతల స్వీకరణ అనంతరం రాష్ట్రానికి విచ్చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ ను, వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు తెలిపారు.

# నూతన నగరంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ

**పటాన్ చెరువు జూన్21 మహానాడు:**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పటాన్ చెరువు నియోజకవర్గ పర్యటనలో భాగంగా 8 కోట్ల 40 రూపాయలతో నిర్మించిన తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయాన్ని, ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ పేరిట నిర్మించిన ఆడిటోరియం ను స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ



మాట్లాడుతూ నూతన నగరంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధిస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విజయంతో కూడిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెల్లాపూర్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను 15 రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తామన్నారు. చెరువులు కుంటలు కాలువలు తెలంగాణకు బలం, వాటిని కాపాడుకోకపోతే ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తుందన్నారు. చెరువులు, కుంటలు, కాల్వలను ఆక్రమించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని,తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఈదుల నాగులపల్లి సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ బాలగౌని రాములు గౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోరాట ఫలితమే ఎన్నికల్లో విజయం

- రాష్ట్ర అభివృద్ధికై ఇక నుండీ పోరాడుదాం
- కలిసి పని చేద్దాం,నమ్మి ఓట్లేసిన ప్రజల ఆశయాలు నెరవేరుద్దాం
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**అమరావతి,మహానాడు:**

కష్టమైనా, నష్టమైనా పోరాడితే ఫలితం ఎలా ఉంటుందో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.

అసెంబ్లీలోఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సమయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



తో కాసేపు చర్చించారు.ఐదున్నర ఏళ్లుగా చేసిన పోరాటానికి ఈ రోజు ఫలితం వచ్చిందని తెలిపారు. ఇక నుండి అందరం కలిసి ముందుకు వెళ్దామని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతకైనా పోరాడేం దుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి సహకారం అవసరమన్నారు.

గ్రామీణాభివృద్ధి మంత్రిగా తన నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా మార్చేందుకు అండగా నిలవాలని పవన్ కళ్యాణ్ ను డా.చదలవాడ కోరారు.

# నాణ్యమైన నెయ్యితో లడ్డులు

### తిరుమల లడ్డులను పరిశీలించిన టిటిడి ఈవో

**తిరుమల, 21 జూన్, మహానాడు:**

నాణ్యమైన నెయ్యి, శెనగపిండి, యాలకులు ఉపయోగించి నమూనా లడ్డూలను సిద్ధం చేయాలని టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు పోటు కార్మికులకు సూచించారు.

శుక్రవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహంలో లడ్డూ తయారీపై జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో నరసింహ కిషోర్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో లడ్డూ తయారీలో ఉన్న సమస్యలు, నాణ్యత తగ్గుముఖం పట్టడంపై కారణాలను ఈవో పోటు కార్మికులను అడిగి తెలుసుకున్నారు.

లడ్డూల తయారీలో వినియోగిస్తున్న బేసన్ పిండి, నెయ్యి, యాలకుల నాణ్యతను పెంపొందించడమే కాకుండా పని భారం విపరీతంగా పెరిగిపోవడంతో మ్యాన్ పవర్‌ను పెంపొందించాలనే పలు సమస్యలను పోటు కార్మికులు ఈఓ ఎదుట నిలదీశారు.

అన్ని మెటీరియల్‌లు తేలియాడే టెండర్లు సేకరిస్తున్నామని, తక్కువ ధర పలికిన వారికి దినుసులు సరఫరా చేసేందుకు బిడ్‌ను కేటాయిస్తారని



సంబంధిత అధికారులు ఈఓకు తెలిపారు.

వారి బాధలు సలహాలను విన్న తరువాత, ఈఓ అత్యంత నాణ్యమైన నెయ్యి, ఇతర పదార్థాలను ఉపయోగించి నమూనా లడ్డూలను తయారు చేయడానికి



ప్రయత్నించాలని వారిని కోరారు.

ఆలయ డీఈవో లోకనాథం, ఏఈవో పోటు శ్రీనివాసులు, రిటైర్డ్ ఏఈవోలు శ్రీనివాసులు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

### ● ఓ పొరుగు సేవల అధికారికి దక్కిన గౌరవం

# నాడు స్థానచలనం.. నేడు స్థానికత

**సత్తెనపల్లి, జూన్21 మహానాడు:**

అధికార మదంతో ఏం చేసినా చలామణి అవుతుందనుకునే నాయకులకు ఈ సంఘటన ఒక చెంపపెట్టు. సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ సతీమణి పొరుగు సేవల అధికారిగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత ఏడాది ఆగస్టు నెలలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ గ్రామానికి వెళ్లి మాజీ సర్పంచ్‌ను తన నివాసంలో కలుసుకున్నారు.

ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్ పార్టీ కిందిస్థాయి నాయకులు అప్పటి మంత్రి అంబటి రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు.

దీంతో పట్టణ వైసీపీ బడా నాయకులు రంగంలోకి దిగి ఆ కుటుంబ వైసీపీ కండువా కప్పుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. వారి ఒత్తిళ్లకు లొంగని మాజీ సర్పంచ్ మిన్నకుండిపోయారు. దీంతో ఆగ్రహించిన నాయకులు మున్సిపల్ కార్యాలయంలో పొరుగు సేవల అధికారిగా పనిచేస్తున్న ఆయన సతీమణిని వెనువెంటనే విధుల నుంచి తప్పించి వేరే ప్రాంతానికి బదిలీ చేశారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, స్థానికంగా కన్నా లక్ష్మీనారాయణ గెలుపొందడంతో విషయాన్ని తెలుసుకొని వెనువెంటనే ఆమెను స్థానిక మున్సిపాలిటీకి బదిలీ చేయించారు.

# జగ్గయ్యపేటలో డయేరియా

- అప్రమత్తమైన అధికారులు.
- డయేరియా విషయంలో నిర్లక్ష్యం వహించొద్దు.
- మెరుగైన వైద్య సేవల్ని అందించాలి.
- అధికారుల్ని ఆదేశించిన వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్.
- జగ్గయ్యపేటలో డయేరియా ప్రబలడం పట్ల మంత్రి ఆరా.
- గురువారం అర్ధరాత్రి హుటాహుటిన జగ్గయ్యపేటకు పరుగులు తీసిన అధికారులు.
- మంత్రి ఆదేశాలతో గురువారం రాత్రంతా జగ్గయ్యపేటలోనే ఎన్టీఆర్ జిల్లా డిఎంహెచ్వో
- పరిస్థితిని సమీక్షిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.
- సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య
- పరిస్థితి అదుపులో ఉంది, ఆందోళన పడొద్దు డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని



**విజయవాడ జూన్ 21: మహానాడు.**

జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా డయేరియా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరా తీశారు. మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖాధికారి డాక్టర్ యం.సుహాసిని,

వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ తన బృందంతో ఆయా ప్రాంతాల్లో హుటాహుటిన గురువారం అర్ధరాత్రి సందర్శించారు. డయేరియా నివారణా చర్యలు చేపట్టారు.

వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

అనుమంచిపల్లి , బూదవాడ, జగ్గయ్యపేట టౌన్, షేర్ మహమ్మద్ పేట లకు చెందిన కొంతమంది విరోచనాలతో బాధపడుతున్నారని, వారు వెంకట సన్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని డిఎంహెచ్వో డాక్టర్ సుహాసిని తెలిపారు. వారు కూడా క్షేమంగా ఉన్నారని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు వివిధ ప్రాంతాలకు చెందిన వారని ఆమె తెలిపారు. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయన్నారు.

సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య

జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య డయేరియా ప్రబలిన ప్రాంతాల్ని గురువారం రాత్రి సందర్శించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్సను అందించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎమ్. సుహాసిని గురువారం రాత్రంతా అక్కడే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. వైద్యాధికారి డా.అనిల్ కుమార్. ఎఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు స్థానికంగా వైద్య సేవలందిస్తున్నారు.

# మునిరామయ్య రిపోర్టును పరిగణనలోకి తీసుకోండి

### సిఐడి అధికారులకు వర్ల రామయ్య లేఖ

**మంగళగిరి, జూన్21: మహానాడు:**

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మీడియా సమావేశంలో పలు వివరాలు వెల్లడించారు.

రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవ రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సీఐడి అధికారులకు లేఖ రాసిన వర్ల రామయ్య.

అనంతపురం జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారిగా ఉన్న మునిరామయ్య అనే పోలీస్ అధికారి విచారణ రిపోర్ట్ ను పరిగణలోకి తీసుకోవాలని సీఐడీకి లేఖ రాసిన వర్ల, గతంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేయమని ఆదేశాలు ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బేవరేజస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి చేపట్టిన కొన్ని అవకతవకలపై వివరణ కోరుతూ ఆయనకు షోకాజ్ నోటీసు ఇచ్చిన ధర్యాప్తు అధికారి ముని రామయ్య ,ఎండీ వాసుదేవ రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చిన దర్యాప్తు అధికారి ముని రామయ్యపై నిప్పులుగక్కిన

విజిలెన్స్‌పై అధికారి కొల్లి రఘురామిరెడ్డి, వాసుదేవరెడ్డికి షోకాజ్ నోటీస్ ఇచ్చిన ముని రామయ్యను వెంటనే డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయమని ఆదేశాలు ఇచ్చిన కొల్లి రఘురామరెడ్డి,ఎండీ వాసుదేవరెడ్డిపై విచారణ చేసిన పాపానికి 2024 ఫిబ్రవరి 9వ తేదీ నుండి జీతభత్యాలు లేకుండా వీఆర్ లో ఉన్న దర్యాప్తు అధికారి మునిరామయ్య

అవినీతి అధికారులను శిక్షించకపోగా, వారిపై విచారణ చేసిన పోలీసు అధికారులను శిక్షించడం ఏమిటని గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వర్ల రామయ్య, సీఐడీ డీజీ ధర్మవరం, తాడిపత్రి, అనంతపురంలలో వాక్ ఇన్ లిక్కర్ షాపులలో అవినీతికి పాల్పడ్డ వాసుదేవరెడ్డిపై చర్యలు తీసుకోవాలని వర్ల కోరారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 22, జూన్ 2024

# మత్స్యకార వేషధారణలో అసెంబ్లీకి

- నర్సాపురం ఎమ్మెల్యే ఎంట్రీ అదుర్స్
- మత్స్యకార వేషధారణలో
- అసెంబ్లీకి వచ్చిన జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్




**అమరావతి జూన్21, మహానాడు:**
సాంప్రదాయ మత్స్యకారునిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టిన నర్సాపురం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ వాస్తవానికి మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి .

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం నియోజక వర్గం నుంచి జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన బొమ్మిడి నాయకర్ చేప, వలతో సాంప్రదాయ మత్స్య కారునిగా వినూత్న రీతిలో అసెంబ్లీలోకి అడుగు పెట్టిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్.

## బిజెపి కార్యాలయంలో అట్టహాసంగా
# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**విజయవాడ జూన్21 మహానాడు:**
రాష్ట్ర బీజేపీ కార్యాలయం వద్ద అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమం నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.
బిజెపి రాష్ట్ర కార్యాలయంలో యోగా దినోత్సవం సందర్భంగా యోగా వల్ల ఆరోగ్యానికి జరిగే ఉపయోగాలను వివరించిన





నిర్వాహకులు దగ్గుబాటి పురంధేశ్వరి, బిజెపి ఎంపి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు యోగా మన దేశంలో ఆవిర్భవించిందన్నారు.

మోదీ మన సంస్కృతి ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని యూఎన్ లో ప్రతిపాదించారన్నారు. 195 దేశాలు ఇవాళ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు

యోగా ఒక శారీరిక వ్యాయామం మాత్రమే కాదు,మనలో మనం ఏకమయ్యే ప్రక్రియగా నేటి కాలంలో ఉండే ఒత్తిడిలను తగ్గించడానికి యోగా ఎంతో అవసరం. పిల్లలకు కూడా యోగా నేర్పించడం అవసరం అని మనం గుర్తించాలి. ధ్యానం, అంతర్మధనం కు సంబంధించిన అంశం గా యోగ అనేది ఒక శారీరక ఆశనంగా భావించకుండా మనలో మనం మమేకం అయ్యే విధంగా చేసుకోవాలి.. ఈ ఒక్కరోజు మనం ఈ కార్యక్రమం చేయడమే కాకుండా ప్రతి రోజు కూడా దీనికోసం కొంత సమయం కేటాయించాలి.

రోజు వారీ కార్యకలాపాలలో భాగంగా వేకువజామున యోగా నిత్యం నిర్వహించాలి. ఇటువంటి అంశాలను గుర్తు చేయడానికి యోగా దినోత్సవం ఏర్పాటు చేయడమైనది

ప్రస్తుత రోజుల్లో పిల్లలు అధిక స్ట్రెస్ కు గురి అవుతున్న తరుణంలో ప్రతి తల్లి తండ్రులు పిల్లలకు అలవాటు చేయాలి

యోగా కార్యక్రమానికి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ,పిట్టల గోవింద్ నిర్వాహకులు గా వ్యవహరించారు

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం బిజెపి సీనియర్ నేత సురేష్ రెడ్డి,కిలారుదిలీప్, బిజెపి మహిళా నాయకురాళ్ళు గాయత్రి, లక్ష్మి, విజయశాంతి, స్వాతీ రావు,రత్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టాలి

- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**గాంధీ భవన్, జూన్21: మహానాడు:**
తెలంగాణ లో ఉన్న యువత ఉద్యోగాల కోసం యూపీఏ హాయంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో ఐటీఐఆర్ కోసం అన్ని అనుమతి ఇచ్చింది.

బీజేపీ అధికారంలోకి వచ్చాకా ఐటీఐఆర్ రద్దు చేసింది. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులు గా ఉన్న కిషన్ రెడ్డి ,యువతకు ఉద్యోగాలు కల్పన మీద దృష్టి పెట్టలేదు. తెలంగాణ కు ఐటీఐఆర్ తీసుకువచ్చే కనీస ప్రయత్నం చేయలేదు.బీజేపీ నేతలు చేసే రెచ్చగొట్టే ప్రసంగాలకు యువత ఆకర్షితులు అవుతున్నారు. రాజకీయాలు తప్ప ఉద్యోగాల గురించి ఆలోచించడం లేదు.దేవుడి పేరుతో రాజకీయాలు చేసి జనాన్ని మాయ చేశారు. ఐటిఐఆర్ వస్తే 15 లక్షల ఉద్యోగాలకు అవకాశం ఉండేదని తెలంగాణ జనాభాలో 25శాతం మందికి ప్రత్యక్షంగా ఉపయోగపడేది అన్నారు. తెలంగాణ యువత ఆ దిశగా ఎందుకు ఆలోచన చేయడం లేదు. ఐటిఐఆర్ తెలంగాణ కు యూపీఏ ఒక సేఫ్ జోన్‌గా హైదరాబాద్‌ను భావించారనీ, వెంటనే తెచ్చే ప్రయత్నం చేయాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను యువత తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

హైదరాబాద్‌కి ఐటిఐఆర్ తెస్తాం అని బండి సంజయ్ మొదటిసారి కేంద్ర మంత్రిగా హైదరాబాద్ వచ్చి చెప్పి ఉంటే బాగుండేది. కానీ భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ చేస్తా అని ఏమోషనల్ చేసే పని చేశారు.. కానీ ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టు.. కానీ భావోద్వేగాలతో రాజకీయాలు చేయవద్దు. ఐటి ఐ ఆర్ వచ్చే వరకు ఈ పోరాటం ఆపేది లేదు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆగేదిలేదు కదా మేము ఇవ్వలేదు.. అనే కన్న మీరు ఇస్తే మీకే క్రెడిట్ వచ్చేది కదాఅని అన్నారు.

**జాయినింగ్స్ విషయం సీఎం పరిధిలోని అంశం.**

రాహుల్ గాంధీ ఏది అనిపించినా మనసులో పెట్టుకోమని చెప్పారు.. లేదంటే.. నేరుగా డిల్లీకి వచ్చి కలసి చెప్పమన్నారు. రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి ఉన్నాను. నా సింగిల్ ఎజెండా ఐటి ఐ ఆర్ సాధన మాత్రమే.ఉద్యోగాల కల్ప వృక్షం ఐటి ఐ ఆర్ హైదరాబాద్ కి రావాలి. ఏపి, తెలంగాణ రెండు రాష్ట్రాలకు నేను ఉపయోగపడుతానన్నారు.

# బీజేపీలోకి వైసీపీ ఎంపీలు..!

- సంచలన వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎమ్మెల్యే

**విజయవాడ,మహానాడు:**
ఏపీ బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ఎంపీలు అంతా బీజేపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ హైకమాండ్‌తో మిథున్ రెడ్డి మాట్లాడు తున్నారని వెల్లడించారు. బీజేపీ పెద్దలు ఒప్పుకుంటే అవినాశ్ రెడ్డి మినహా మిగితా ఎంపీలు కాషాయ కండువా కప్పుకుంటారని అన్నారు.



# టెక్టోరోకు గూగుల్ గ్రోత్ యాక్సిలరేటర్ అవార్డు

- లండన్‌లో అవార్డు స్వీకరించిన ఎం డీ శ్రీధర్ దన్నపనేని




**హైదరాబాద్, జూన్ 21: మహానాడు:**
ఆండ్రాయిడ్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్‌ల విస్తరణ, సమీకృతంలో విశేషమైన సహకారం అందించినందుకు గూగుల్ నుండి టెక్టోరో కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతిష్టాత్మక గ్రోత్ యాక్సిలరేటర్ అవార్డును అందుకుంది.

లండన్‌లో జరిగిన ఆండ్రాయిడ్ ఎంటర్‌ప్రైజ్ గ్లోబల్ పార్ట్‌నర్ సమ్మిట్ 2024లో ఈ అవార్డును టెక్టోరో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ దన్నపనేని అందుకున్నారు.

ఈ సందర్భంగా టెక్టోరో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ దన్నపనేని మాట్లాడుతూ "గ్రోత్ యాక్సిలరేటర్ అవార్డును అందుకోవడం గర్వంగా ఉంది. ఈ గుర్తింపు మా అంకితభావంతో కూడిన బృందం యొక్క కృషి, పట్టుదల, ఆండ్రాయిడ్ అడాప్షన్‌ను డ్రైవింగ్ చేయడంలో ఎడతెగని మా శ్రమకు, సాధనకు నిదర్శనం. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఆండ్రా యిడ్ కస్టమర్ అనుభవం, కార్యాచరణ సామర్థ్యం బలమైన భద్రతపై దృష్టి ఈ మైలురాయిని సాధించడంలో కీలకమైనవని అన్నారు.

మా భాగస్వాముల పురోగతికి నిబద్ధతతో పని చేస్తామని శ్రీధర్ చెప్పారు. మా సామర్థ్యాన్ని మెరుగు పరుచుకునేందుకు అత్యాధునిక ఏ ఐ సాంకేతికతను తాము వినియోగిస్తున్నామని తెలిపారు.

ఈ అవార్డు వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.

# ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసిన రేవంత్ రెడ్డి

- హైదరాబాద్ బీఆర్ఎస్ ఇన్చార్జి దాసోజు శ్రవణ్



**హైదరాబాద్ జూన్ 21: మహానాడు:**
"పార్టీ ఫిరాయింపులు నమ్మి ఓట్లేసిన ప్రజలకు ద్రోహం చేయడమే కాకుండా ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీస్తాయనీ రాజీవ్ గాంధీ అన్నట్లుగా బి ఆర్ ఎస్ ఇంచార్జీ దాసో జు శ్రావణ్ నాటి కాంగ్రెస్ విధానాలకు నేటి కాంగ్రెస్ విధి విధానాలకు గల తేడాలను ట్విటర్‌లో పోస్ట్ చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రిఇతర పార్టీల నుండి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఉంది, ముఖ్యంగా రాజీవ్ గాంధీ కాలంలో ప్రజాస్వామ్య ప్రక్రియ యొక్క విలువలు సమగ్రతను కాపాడటానికి తీసుకురాబడిన పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయి. ఈ చట్టాలను విస్మరిస్తూ, రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువలను దెబ్బతీశారు.

రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు రాజకీయ పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించారు, కానీ ఇప్పుడు అదే పద్ధతులను స్వయంగా అనుసరిస్తున్నారు. వీరి చర్యల ద్వారా రాజీవ్ గాంధీ తీసుకురాబడిన ప్రజాస్వామిక విలువలను, భారత రాజ్యాంగాన్ని, ఎన్నికల పవిత్రతను, ఓట్లేసిన ప్రజల మనోభావాలను కాలరాస్తున్నారు.

రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పూనుకుంటు తాను చేసిన ఎన్నికల వాగ్దానాలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్ళించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులను చట్ట విరుద్ధంగా నిర్బంధించడం తీవ్రంగా ఖండిస్తున్నాము. వారిని వెంటనే నిస్సందేహంగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

# లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్

- 26న ఎన్నిక



**న్యూఢిల్లీ, జూన్21 మహానాడు:**
లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ ఎంపికయ్యారు. స్పీకర్ ఎన్నిక పూర్తయ్యే వరకు లోక్‌సభ ప్రిసైడింగ్ అధికారిగా ఆయన కార్య కలాపాలు నిర్వహిస్తారు.

18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. ఆయనకు సహాయంగా ఉండే ఛైర్ పర్సన్ల ప్యానెల్ లో కె. సురేష్ (కాంగ్రెస్). టీఆర్ బాలు (డీఎంకే), రాధా మోహన్ సింగ్, (బీజేపీ), ఫగ్గన్ సింగ్ కులస్తే (బీజేపీ), సుదీప్ బంధోపాధ్యాయ,(టీఎంసీ) ఉన్నారు.

ఈ వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు.

భర్తృహరి మహతాబ్ ఒడిశా లోని కటక్ నుంచి ఏడు సార్లు విజయం సాధించారు.

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందే ఆయన బిజూ జనతాదళ్‌ని వీడి బీజేపీలో చేరారు. కటక్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఏడోసారి విజయ దుందుభి మోగించారు.

18వ లోక్‌సభ సమావేశాలు జూన్ 24 నుంచి ప్రారంభం కానుండగా, జూన్ 24, 25 తేదీల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం,జూన్ 26న స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు.




## కౌరవ సభను గౌరవ సభగా
# మార్చిన చంద్రబాబునాయుడు...

**అమరావతి,జూన్ 21 మహానాడు:**
చంద్రబాబునాయుడు సంకల్పానికి దైవబలం తోడుగా ఉందనీ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

వైఎస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో కౌరవ సభ మాదిరిగా ఉన్న శాసనసభ సమావేశాలను చంద్రబాబునాయుడు గౌరవ సభగా మార్చారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గౌరవ సభలో నేడు ఆయన అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందన్నారు.

కౌరవ సభను గౌరవ సభగా మారుస్తానని శపధం చేసిన నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోకి అడుగు పెడుతున్న సందర్భంగా తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ద్వారకా తిరుమలలో మొక్కులు తీర్చుకునేందుకు శుక్రవారం ఉదయం నగరం నుంచి బయలు దేరి వెళ్ళారు. ద్వారాకా తిరుమల వెళుతున్న బస్సుకు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో కౌరవ సభగా ఉన్న అసెంబ్లీని గౌరవ సభగా మార్చిన తర్వాతే తాను అసెంబ్లీలోకి అడుగుపెడతానని నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రతిజ్ఞ నెరవేరి నేడు ఆయన అసెంబ్లీలోకి అడుగుపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కురుక్షేత్రంలో కౌరవులు, పాండవుల మధ్య జరిగిన యుద్ధం మాదిరిగానే 2024 ఎన్నికలు జరిగాయని అన్నారు. నారా చంద్రబాబునాయుడితో పాటుగా ఆయన సతీమణి భువనేశ్వరిపైన కూడా విమర్శలు చేయడంతో పాటుగా అనరాని మాటలు అన్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు చేసిన ప్రతిజ్ఞ నెరవేరాలని దేవుళ్ళందరితో పాటుగా ప్రజలను పార్టీ శ్రేణులను వేడుకున్నామని అన్నారు. ఎండ, వానను సైతం లెక్కచేయకుండా 53 రోజులు జైలులో గడిపి ఏనాడు ధైర్యం కోల్పోకుండా నారా చంద్రబాబునాయుడు పోరాడారని చెప్పారు. రాష్ట్ర ప్రజల కోసం చంద్రబాబునాయుడు పోరాడిన తీరు కురుక్షేత్రంలో అర్జునుడు, శ్రీకృష్ణుడు కూడా చంద్రబాబునాయుడు సంకల్పం ముందు చాలరని అన్నారు. మండుటెండలో రోజుకు ఐదు సభల్లో పాల్గొనడం అంటే అది దైవబలం వల్లనే చంద్రబాబు నాయుడికి సాధ్యమైందన్నారు. చంద్రబాబు నాయుడికి దేవుడు ఇచ్చి దైవబలం మరింతగా పెరగాలని పార్టీ శ్రేణులు ద్వారకా తిరుమల వెళ్ళి మొక్కు తీర్చుకోవడం చాలా సంతోషించదగిన విషయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, గొరిపాటి మురళీ, కొలసాని నాగమణి, మార్త సూర్యకుమారి, రాజామణి, దేవరపల్లి ఆంజనేయులు, జాస్తి కృష్ణారావు, దోనేపూడి రమాదేవి, తదితరులు ఉన్నారు.


9


జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 22, జూన్ 2024






## చెరువుల ఆక్రమణలపై

# క్షేత్రస్థాయి సర్వే...

- సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదారాబాద్, జూన్ 21: మహానాడు:**
ఆక్రమణలకు గురైన చెరువులను పూర్వస్థితికి కృషి చేస్తామని సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్, అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో గల చెరువులు, కుంటలపై సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టీజీఆర్ఏసీ) రిమోట్ సెన్సింగ్ సాంకేతిక ద్వారా 2014 ఉంచి 2023 వరకూ ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటల సంబంధించిన నివేదకను ఈ సందర్భంగా విశ్లేషించడం జరిగింది.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2014కు పూర్వం 417 చెరువులు, కుంటలు ఉన్నాయి. అందులో 182 చెరువులు కుంటలు పూర్తిగా దురాక్రమణలకు గురయ్యాయి. మరో 76 చెరువులు, కుంటలు పాక్షికంగా ఆక్రమణలకు గురైనట్లు టీజీఆర్ఏసీ తన నివేదికలో స్పష్టం చేసింది. గ్రేటర్ నుంచి అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో మొత్తంగా 503 చెరువులు కుంటలు ఉండగా.. ఇందులో 62 చెరువులు పూర్తిగా అక్రమణలకు గురయ్యాయి. మరో 102 చెరువులు, కుంటలు పాక్షికంగా ఆక్రమణలకు గురయ్యాయి.

వీటికి అదనంగా 2014 నుంచి 2023 వరకూ.. గ్రేటర్ లోని 417 చెరువులకు గాను 11 చెరువులు పూర్తిగా, మరో 7 చెరువులు పాక్షికంగా ఆక్రమణకు గురయ్యాయి. ఇక గ్రేటర్ నుంచి అవుటర్ పరిధిలో గల 503 చెరువులలో 27 చెరువులు పూర్తిగా ఆక్రమణకు గురికాగా మరో 24 చెరువులు పాక్షికంగా ఆక్రమించబడినట్లు తేలింది.

ఈ రకంగా గ్రేటర్, అవుటర్ పరిధిలో గల మొత్తం 920 చెరువులు, కుంటలకు గాను 282 పూర్తిగా ఆక్రమణకు గురి అయ్యాయి. మరో 209 చెరువులు పాక్షిక ఆక్రమణకు గురి అయినట్లు ఆయా సంవత్సరాల ఉపగ్రహ చిత్రపటాలు మరియు సర్వే ఆఫ్ ఇండియా వారి టోపోషీట్ ల రిమోట్ సెన్సింగ్ సాంకేతిక పరిజ్ఞాన పరిశీలన ద్వారా స్పష్టమైంది. చెరువులు కుంటలు అక్రమణాలకు సంబంధించిన టోపోషీట్‌లను, చిత్ర పటాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ఆక్రమణలపై సమగ్ర క్షేత్ర స్థాయి సర్వే ద్వారా వాటిని పూర్వస్థితికి పునరుద్ధరించడానికి చర్యలు చేపడతామని తెలియజేసారు.

ఈ సమీక్షా కార్యక్రమంలో టీజీఆర్ఏసీ సంస్థ అడిషనల్ డైరెక్టర్ జనరల్ పి.మనోహర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ అయిన డా.ఎస్. బాల కృష్ణ, పి.ప్రకాష్,అశ్విని కుమార్ దాస్ ఏ ఓ ఆర్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు

**హైదారాబాద్,జూన్21: మహానాడు:**
త్వరలోనే కాంగ్రెస్ పార్టీలోకి చేరనున్న 20 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆలోచనా ధోరణి తో బిఆర్ఎస్ ఖాళీ అయ్యే అవకాశం వుందనీ,కేసీఆర్ విధానాలే బిఆర్ఎస్ను ముంచాయంటున్నారు.

### పోచారంతో సీఎం భేటీపై దానం స్పందన

పోచారం శ్రీనివాస్ రెడ్డే కాదు, చాలామంది బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడానికి ఇంట్రెస్ట్‌గా వున్నారు

గ్రేటర్ హైదరాబాద్ మొత్తం ఖాళీ అవుతుంది .కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, గూడెం మహిపాల్ యాదవ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, కుత్బుల్లా పూర్ ఎమ్మెల్యే వివేకానంద్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్ చేరిక ఉంటుంది

మల్లారెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా వున్నారు .సీఎం రేవంత్ రెడ్డి, సునీల్ కనుగోలు చేరికలపై రెండు మూడు రోజులుగా సీఎం నివాసంలో చర్చించారు .పల్లా , ప్రశాంత్ రెడ్డి, హరీష్ రావు, కేటీఆర్‌లు తప్పా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఖాళీ అవుతారు

హరీష్ రావుతో కొందరు బిజెపికి వెళ్ళడానికి ట్రై చేస్తుండగా,బిఆర్ఎస్ పార్టీ అయోమయంలో పడగా,ప్రమాదం నుండి బయటపడే పనిలో ఎమ్మెల్యేలున్నారు.

## తలసానిని పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 21 మహానాడు:**
మాజీమంత్రి, సనత్ నగర్ ఎం ఎల్ సి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మరణించగా, శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఎం ఎల్ సి ఎం ఎస్ ప్రభాకర్ రావు లు వెస్ట్ మారేడ్ పల్లి లోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం,



సానుభూతిని తెలిపారు.





## మహిళా శక్తి క్యాంటీన్‌లలో

# అమ్మ చేతి వంట

- ప్రతి ఇంటా అమ్మ చేతి వంట
- మహిళా శక్తి క్యాంటీన్లకు సాధ్యం
- సచివాలయంలో క్యాంటీన్లను ప్రారంభించిన మంత్రి సీతక్క, సీఎస్
- సర్వపిండితో పాటు పలు వంటకాల కొనుగోలు
- పిండి వంటలు మంచి రుచికరంగా ఉన్నాయని మంత్రి అభినందన

**హైదారాబాద్, జూన్ 21 మహానాడు:**
రాష్ట్రంలోని మహిళా సంఘ సభ్యులందని కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఆ దిశలో గ్రామీణ మహిళకు ఉపాది అవకాశాలు పెంచుతున్నారు. ఇప్పటికే గుర్తించిన 17 వ్యాపారాల్లో మహిళా సంఘాలకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సీఎస్ శాంతికుమారితో కలిసి రాష్ట సచివాలయంలో శనివారం నాడు రెండు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంబించారు. సర్వపిండితో పాటు పలు వంటకాలను కొనుగోలు చేసి రుచి చూసారు. మంచి రుచి,నాణ్యమైన ఆహర పథర్దాలను అందిస్తున్న



మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు. సచివాలయంలో సందర్శకులకు తెలిసేలా మంత్రుల పేషిల వద్ద మహిళ శక్తి క్యాంటీన్ల అడ్రస్ తెలిపే ఏర్పాట్లు చేయాలన్నారు.

మహిళా సంఘ సభ్యులు తమకు సచివాలయంలో క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అమ్మ చేతి వంటను ప్రతి ఇంటికి అందించేలా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి.. వేల మందికి ఉపాధి కల్పించాలని కోరారు. పేదరిక నిర్మూలన జరగాలంటే మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పథంలో నడవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యాంటిన్లు, సోలార్ ఉత్పత్తి, ఈవెంట్ మేనేజ్మెంట్, డెకరేషన్ ఫోటోగ్రఫీ, మీ సేవ కేంద్రాల వంటి వ్యాపారాల్లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతున్నామన్నారు. గ్రామాల్లో జరిగే ఫంక్షలకు మహిళా సంఘాలు పిండివంటలు సరఫరా చేసే స్థాయికి ఎదగాలన్నారు.

మహిళా శక్తి క్యాంటీన్లకు సెక్రటేరియట్లో మొదటి అడుగు పడిందన్న మంత్రి 20 రోజుల్లో జిల్లా ఆస్పత్రుల్లో మహిళా శక్తి కాంటీన్లను ప్రారంభించే పనులను వేగవంతం చేయాలని సీఎస్ శాంతి కుమారిని కోరారు. తెలంగాణ మహిళా సంఘాలు దేశానికే ఆదర్శంగా ఎదుగుతాయన్న నమ్మకాన్ని మంత్రి వ్యక్తం చేసారు. మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంబోత్సవ కార్యక్రమంలో మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారితో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, పీఆర్ అండ్ ఆర్ డీ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, సీఎం కార్యలయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గోన్నారు.

### కార్పొరేట్ క్యాంటీన్లను తలపిస్తున్న మహిళా శక్తి క్యాంటిన్లు.

సచివాలయంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటిన్లు కార్పోరేట్ క్యాంటీన్లకు తీసిపోని విధంగా ఉన్నాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మహిళా సమాఖ్యలు ఏర్పాటు చేసిన రెండు క్యాంటిన్లు చూడగానే ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. ఈ క్యాంటీలన్లలో పిండివంటలు, చిరుతిల్లు, స్నాక్స్, స్వీట్లు, పొడులు, పచ్చల్లు, సర్వప్ప, సకినాలు, హరిసెల వంటి తెలంగాణ చిరుతిల్లను విక్రయిస్తున్నారు. మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి సీతక్క సర్వపిండిని కొనుగోలు చేసారు. మహిళా సంఘ సభ్యుల అతీధ్యాన్ని స్వీకరించి పిండి వంటల రుచి చూసారు. పచ్చడితో గారేలను రుచి చూసి తన చిన్ననాటిని గుర్తు చేసుకున్నారు. తమ ఇంటిలో తిన్నట్లుగానే పిండి వంటలు రుచిగా ఉన్నాయని మంత్రి కితాబిచ్చారు. దినదినాభివృద్దిగా వ్యాపారం వర్ధిల్లాలని ఆకాక్షించారు. తమకు శిక్షణ ఇచ్చి క్యాంటిన్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఇచ్చినందుకు మహిళా సంఘాల సభ్యులు మంత్రికి దన్యవాదాలు తెలిపారు. మీ సహకారంలో మరింత ముందుకు వెళ్దామన్నారు.

# ప్రైవేట్ వారికి అప్పగిస్తే సింగరేణి కుదేలు

(మొదటిపేజీ తరువాయి..)

సంవత్సరాలలో 8 భూగర్భ ఘనులు, మూడు ఓపెన్ కాస్ట్ గనులు మూతపడబోతున్నాయి. ఆ తర్వాత రానున్న ఐదు సంవత్సరాలలో అంటే 2032 నాటికి మరో ఐదు భూగర్భ గనులు ఆరు ఓపెన్ కాస్ట్ గనులు మూతపడుతున్నాయి. 2037-38 నాటికి మరో 5 గనులు మూతపడుతున్నాయి

ఈ విధంగా చూస్తే ప్రస్తుతం 39 గనులు 40 వేల మంది కార్మికులు ఉన్న సింగరేణి మరో 15 ఏళ్లలో 8 గనులు ఎనిమిది వందల మంది కార్మికుల స్థాయికి పడిపోయి సింగరేణి మూతపడే ప్రమాదం ఉంది. తెలంగాణ ప్రాంత నాయకులుగా ఈ పరిణామాన్ని ఊహించలేము

సింగరేణి సంస్థకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఇంకా మిగిలి ఉన్న 1400 మిలియన్ టన్నుల బొగ్గు తీసేందుకు వీలుగా చట్ట ప్రకారంగానే రిజర్వేషన్ కోటాలో బ్లాకులు కేటాయించాలని కోరుతున్నానన్నారు.

ఈ విషయంలో ప్రధానమంత్రి తో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడి వారిని ఒప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అవసరమైతే మా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు నేను అఖిలపక్షంగా అన్ని పార్టీల వారు కూడా కలిసి ప్రధానికి విజ్ఞప్తి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం. తెలంగాణ బిడ్డగా కిషన్ రెడ్డి సింగరేణికి న్యాయం చేయాలని చేస్తారని భావిస్తున్నాం అన్నారు.

ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్న 4000 మెగావాట్ల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు, మరో నాలుగు వేల మెగావట్ల ప్లాంట్ ఎన్టిపిసి కేంద్రానికి, సింగరేణి సంస్థ నిర్మిస్తున్న మరో ఎనిమిది వందల మెగావాట్ల ప్లాంట్ కు కూడా బొగ్గు ఎంతో అవసరం ఉంది. ఇది సుమారు 24 మిలియన్ టన్నులు. ఈ డిమాండ్ కు తగ్గట్టు బొగ్గు ఉత్పత్తి జరగాలంటే సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నేను స్వయంగా గత బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలిసి ఈ విషయాలు వివరించి కొత్త బ్లాకులు కేటాయించాలని తాటిచర్ల బ్లాక్-2 కు అనుమతి ఇవ్వాలని కోరానన్నారు.

ఇప్పుడు కూడా కిషన్ రెడ్డి ని కోరేది ఏంటంటే సింగరేణి




సంస్థ బతకాలన్నా, దానిలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న లక్షలాదిమంది తెలంగాణ ప్రజల భవిష్యత్తు దృశ్య సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించడం ఎంతో అవసరం అన్నారు.

గతంలో నిర్వహించిన వేలంపాట ద్వారా సత్తుపల్లి బ్లాక్-3 కోయగూడెం బ్లాకు-3 లను పొందిన ప్రైవేటు కంపెనీల వారు ఇప్పటివరకు అక్కడ బొగ్గు తవ్వకాలు ప్రారంభించలేదు. కనుక చట్ట ప్రకారం ఆ కేటాయింపులు రద్దుచేసి ఆ బ్లాకులు సింగరేణికి కేటాయించాలని కోరుతున్నాను. ఆ రెండు బ్లాకులు కేటాయిస్తే సింగరేణి వెంటనే అక్కడ తవ్వకాలు ప్రారంభిస్తుంది.

135 సంవత్సరాల చరిత్ర కలిగి దేశంలోనే తొలి ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా కీర్తి గడిచిన సింగరేణి ప్రస్తుతం బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియ వల్ల అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశ బొగ్గు శాఖ మంత్రిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన కిషన్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం వల్ల సింగరేణి ఉజ్వల భవిష్యత్తుపై మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. సింగరేణి పూర్వ వైభవం కోసం మీ వంతుగా బొగ్గు బ్లాక్లు దక్కించేలా చూడాలని, అవసరమైతే మైనింగ్ లో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణిని కాపాడేందుకు చట్టంలో సవరణలు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు కార్మికుల జీవితాల్లో కొత్త ఉషోదయం నింపాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

భారతదేశ చరిత్రలో తొలిసారిగా తెలంగాణ ప్రాంతం నుంచి కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడం మనందరికీ సంతోషకరం అన్నారు.

సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి ఆయువు పట్టు, ఉద్యోగాల గని అని కూడా పేరుంది. సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న గోకుతూనే మన రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు అలాగే మన పక్కన ఉన్న ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలు కూడా నడుస్తున్నాయి. గతం కంటే ఇప్పుడు సింగరేణి సంస్థ మరింత ఎక్కువ బొగ్గును తీసి రాష్ట్ర అభివృద్ధికి అలాగే దేశ బొగ్గు స్వయం సమృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎం ఎం డి ఆర్ ( మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్మెంట్ రెగ్యులేషన్ ))యాక్టు సవరణ జరగక పూర్వం అంటే 2015 కు ముందు ఈ ప్రాంతంలోని బొగ్గు నిలువల్ల పైన సింగరేణి సంస్థకే పూర్తి అధికారం ఉండేది. త్రై పాక్షిక ఒప్పందం ప్రకారం గోదావరి ప్రాణహిత లోయ ప్రాంతాల్లో సింగరేణికి 600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 44 మైనింగ్ లీజులు ఇవ్వబడి ఉన్నాయి. వీటిలో 388 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 3008 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసే అవకాశం ఇవ్వబడింది. అయితే ఇప్పటివరకు దీనిలో సగం అంటే 15 85 మిలియన్ టన్నుల బొగ్గు మాత్రమే తీయడం జరిగింది. ఇంకా 14 22 మిలియన్ టన్నుల బొగ్గు తీయడానికి అవకాశం ఉంది.

అపార అనుభవం గల సింగరేణి సంస్థ ఈ బొగ్గును వెలికి చేయడానికి సిద్ధంగా ఉంది. కానీ 2015 లో సవరించబడిన ఎం ఎం డి ఆర్ చట్టం ప్రకారం ఇప్పుడు గోదావరి ప్రాణహిత ప్రాంతంలో సింగరేణికి ఉన్న లీజు హక్కును కోల్పోవాల్సి వచ్చింది. ఏ కొత్తగని తవ్వాలన్నా సరే గతంలో మాదిరిగా కాకుండా సవరించిన కొత్త చట్టం ప్రకారం బ్లాకులను పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కొత్త చట్టంలోని రిజర్వేషన్ పద్ధతి ప్రకారం సింగరేణికి కొత్త గనులు కేటాయించే అవకాశం ఉంది. ఈ సెక్షన్ ప్రకారం తమకు అతి ముఖ్యమైన నాలుగు బొగ్గు బ్లాక్లు కేటాయించాలని సింగరేణి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖను కోరింది. వాటిలో సత్తుపల్లి బ్లాక్ -3, కోయగూడెం బ్లాక్ 3, శ్రావణపల్లి బ్లాకు, పీకే ఓసి డిప్ సైడ్ బ్లాక్ లు ఉన్నాయి. ఈ బ్లాకులో ఇప్పటికే సర్వే పూర్తయింది. ఈ బ్లాక్ లను ఆనుకొని పాత గనులు నడుస్తున్నాయి. ఈ బ్లాకులో కేటాయిస్తే ఎక్కువ ఖర్చు కష్టం లేకుండా అందుబాటులో ఉన్న ఇన్ఫ్రా స్ట్రక్చర్ తో సింగరేణి వెంటనే బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించే అవకాశం ఉంది.

అలాకాకుండా ఈ నాలుగు బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా విక్రయించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది చాలా బాధాకరం. ఒక ప్రభుత్వ సంస్థకు మన ప్రభుత్వాలు సహకరించకపోవడం విచారం అని ఆయన అన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 22, జూన్ 2024

# కొణిదెల వారి లక్కీ లక్ష్మీ

## క్లింకారా రాకతో మారిన మెగా ఫ్యామిలీ అదృష్టం

**సాధారణంగా ఒక కుటుంబానికి ఇంట్లోకి కొత్త కోడలు అడుగు పెట్టినప్పుడు లేదంటే అమ్మాయి పుట్టినప్పుడు బాగా కలిసొస్తోందంటారు. లక్ష్మీదేవి ఇంట్లోకి అడుగు పెట్టిందని, ఇల్లు కళకళలాడుతోందని, కష్టాలన్నీ తొలిగిపోయాయని కుటుంబ సభ్యులు గర్వంగా, ఆనందంగా చెబుతుంటారు. అన్నీ శుభశకునాలే జరుగుతున్నాయనే సంతోషాన్ని కూడా పంచుకుంటారు. అంతేకాదు.. వారిని నెత్తిన పెట్టుకుంటారు. ఇవన్నీ మధ్య తరగతి వర్గాల్లోనే ఎక్కువ. కానీ, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. చిత్రసీమలో పేరుగాంచిన ఓ కుటుంబానికి ఒక లక్కీ లక్ష్మీ తిరుగులేని విజయాలను అందించింది. లక్కీ గర్ల్ రాకతో ఆ కుటుంబం మరింత ఎత్తుకు ఎదిగినట్లుగా సంబురాల్లో పడింది.**

### పుట్టినప్పటి నుంచే సంతోషం

2023, జూన్ 20 అనేది మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతుల జీవితంలో మరచిపోలేని రోజు. అదే రోజు క్లీంకార పుట్టుకతో తల్లిదండ్రులుగా జీవితంలో కొత్త అంకాన్ని ప్రారంభించారు. క్లింకారా.. మెగా కుటుంబంలోకి వచ్చిన తర్వాత ఏదైనా స్పెషల్ ఈవెంట్గా చేస్తున్నారు. ఉపాసన పుట్టినరోజు సందర్భంగా క్లీంకార ఆగమనానికి సంబంధించిన హృదయానికి హత్తుకునే అందమైన వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేశారు. క్లింకారా పుట్టి నెల రోజుల తర్వాత క్లీంకార వన్ మంత్ బర్త్ యానివర్సరీ వీడియోను టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ జోసెఫ్ ప్రతనిక్ డైరెక్ట్ చేశారు. ఈ



వీడియోలో లెజెండ్రీ యాక్టర్ మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖా కొణిదెలతో పాటు ఉపాసన తల్లిండ్రులు శోభా కామినేని, అనీల్ కామినేని సహా కుటుంబ సభ్యులందరూ ఉన్నారు. క్లింకారా రాకతో అందదరిలోనూ ఎగ్జయిట్‌మెంట్, ఆనందంతో ఉన్నారు. క్లీంకార పుట్టిన తర్వాత కుటుంబ సభ్యులు ఏదైనా పండుగ వాతావరణంలో చేసుకుంటున్నారు. వాటన్నింటినీ కూడా వీడియోల్లో, సోషల్ మీడియాల్లో అందంగా చూపిస్తూ వచ్చారు. ఇక, ఒక సందర్భంలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ "క్లీంకార పుట్టే సమయంలో మా అందరిలోనూ తెలియని టెన్షన్ ఉందని, అంతా సరిగ్గా జరగాలని మేం అందరూ ప్రార్థించామని, అందుకు తగినట్టే అన్నీ అనుకూలంగా మారి సరైన సమయం కుదరటంతో పాప ఈ లోకంలోకి అడుగు పెట్టిందని భావిస్తున్నట్లు సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. పాప పుట్టిన ఆ క్షణం మనసుకి ఆహ్లాదంగా, చాలా సంతోషంగా అనిపించిందని, పాప పుట్టటానికి పట్టిన 9 నెలల సమయం, అప్పుడు జరిగిన ప్రాసెస్ అంతా తలుచుకుని హ్యాపీగా ఫీలయ్యాం సంతోషంగా చెప్పుకున్న విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా ఉపాసన కొణిదెల మాట్లాడుతూ "మా పాప ద్రావిడ సంస్కృతిలో భాగం కావాలని నేను కోరుకున్నానని ఆమె పేరుకి ముందు, వెనుక ఎలాంటి ట్యాగులను ఇవ్వవద్దన్నారు. ఆమె జీవితంలో ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాలని, అందరితో కలిసి సంతోషంగా ఉన్న సమయానికి విలువ ఇవ్వాలని భావిస్తున్నట్లు ఉపాసన వెల్లడించారు.

### పంద్రాగస్టు గుర్తుందా

మెగా కుటుంబంలోకి వారసురాలు వచ్చినప్పటి నుంచే అంతా ఖుషీ ఖుషీ ఉంటున్నారు. రామ్ చరణ్ దంపతులు క్లింకారాకు సంబంధించిన ప్రతి మూమెంట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఆగస్టు 15 ఇండిపెండెన్స్ డే సందర్భంగా క్లీంకార హ్యాపీ మూమెంట్స్ తో పాటు ఆ చిన్నారి జెండా ఆవిష్కరిస్తున్న ఫొటోస్ షేర్ చేశారు. దీంతో ఈ పిక్స్ క్షణాల్లో వైరల్ గా మారాయి. తన ఫస్ట్ ఇండిపెండెన్స్ డేని సెలబ్రేట్ చేసుకుంది క్లీంకార. ఈ సెలబ్రేషన్స్ అమ్మమ్మ, తాతయ్యలతో కలసి చేసుకోవడం విశేషం. ఫొటోలను ఉపాసన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అమ్మమ్మ, తాతయ్యలతో అమూల్యమైన క్షణాలు. క్లీంకార ఫస్ట్ ఇండిపెండెన్స్ డే అని ట్యాగ్ లైన్ రాసింది. దీంతో ఈ పిక్స్ చూసి మురిసిపోయారు.

### మెగా ఫ్యామిలీలో కలిసొచ్చిన క్లింకారా

మెగాస్టార్ చిరంజీవి కుటుంబానికి తాజాగా పరిస్థితులు అన్నీ కలిసొస్తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి మనవరాలు క్లింకార కొణిదెల వారి కుటుంబానికి అదృష్టదేవతగా మారిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గతేడాది జూన్ 20వ తేదీన క్లింకార కొణిదెల రామ్ చరణ్, ఉపాసన దంపతులకు జన్మించింది. క్లింకార భూమిమీదకు రావడానికి కొద్దిరోజులు ముందు ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటునాటు పాటకు ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆస్కార్ అవార్డు దక్కింది. క్లింకార జన్మించిన తర్వాతే ఆమె బాబాయ్ వరుణ్ తేజ్.. లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్నాడు.2023 నవంబరు ఒకటో తేదీన వీరి పెళ్లి ఇటలీలో వైభవోపేతంగా జరిగింది. మనవరాలు ఇంట్లోకి అడుగుపెట్టిన తర్వాతే చిరంజీవికి పద్మభూషణ్ పురస్కారం దక్కింది. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకుగాను కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును ఆయనకు ప్రదానం చేసింది.

### రాజకీయ మలుపు

మెగాస్టార్ చిరంజీవి కుటుంబం దశాబ్దాల కిందటే రాజకీయాల్లో అడుగుపెట్టింది. చిరంజీవికి ఉన్న అభిమానాన్ని రాజకీయ పదవులుగా మల్చుకునేందుకు ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2008లో ఆయన ప్రజారాజ్యం పార్టీని స్థాపించగా.. 2009లో ఉమ్మడి ఏపీలో 294 నియోజకవర్గాల్లో పోటీ చేసి 18 అసెంబ్లీ స్థానాల్లో గెలిచారు. ఆ తర్వాత 2011లో కాంగ్రెస్లో విలీనం చేశారు. ప్రజారాజ్యం అయితే, ఆ తర్వాత చిరంజీవికి కేంద్రంలో పదవి ఇచ్చినా.. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అప్పటికే ప్రజారాజ్యం పార్టీలో చిరంజీవి, నాగబాబు, పవన్ కళ్యాణ్, అల్లు అరవింద్ కీలకంగా ఉన్నారు. అప్పుడు పవన్ కళ్యాణ్ తెలంగాణలో చేసిన బస్సు యాత్ర అందరికీ గుర్తుండే ఉంటుంది.

రాజకీయాల్లో దూరంగా ఉన్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ 2014లో జనసేన పార్టీని స్థాపించారు. 2014 సాధారణ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీతో జత కట్టారు పవన్. 2019 ఎన్నికల్లో ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామని పవన్ ప్రకటించినా.. కూటమి ఏర్పాటుతో కొన్ని స్థానాలకు పరిమితం అయ్యారు. అప్పుడు గాజువాక, భీమవరం అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పవన్ పోటీ చేసి ఓడిపోయారు.

### ఇప్పుడు గెలుపు.. మంత్రి

తాజాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అద్భుత విజయాన్ని కైవసం చేసుకున్నది. . గత ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీచేసి ఓటమి పాలైన పవన్ కళ్యాణ్ ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీచేసి 70వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఘన విజయాన్ని నమోదు చేసుకున్నారు. జనసేన పార్టీ పోటీచేసిన 21 నియోజకవర్గాల్లోను గెలుపొంది రికార్డు నెలకొల్పింది. అంతేకాకుండా జనసేన ఇటు కేంద్రంలో, అటు ఏపీలో ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యులుగా నిలిచింది. దీంతో ఏపీ రాష్ట్ర కేబినెట్లో పవన్ డిప్యూటీ సీఎం పదవి వరించింది. ఏపీ ఎన్నికల్లో జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించి సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడం, అయితే జనసేన సక్సెస్ కు క్లీంకార సెంటిమెంట్ కూడా కలిసొచ్చిందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. క్లీంకార రియల్ గేమ్ ఛేంజర్ అంటూ నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా అభిప్రాయపడుతున్నారు. క్లీంకార పుట్టిన తర్వాత చిరంజీవికి పద్మవిభూషణ్, ఆర్.ఆర్.ఆర్ సినిమాలోని నాటు నాటు సాంగ్ కు ఆస్కార్ అవార్డ్.. ఇప్పుడు పవన్కు డిప్యూటీ సీఎం పదవి రావడం.. మెగా కుటుంబాన్ని ఆనందంలో ముంచెత్తుతున్నది.


### లక్కీ లక్ష్మీ

మెగా ప్రిన్సెస్, మెగా ఫ్యామిలీకి లక్కీ లక్ష్మీగా క్లింకార మారిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ పాపను సోషల్ మీడియాకు దూరంగా పెంచాలని రామ్ చరణ్, ఉపాసన దంపతులు నిర్ణయించారు. అందుకే ఆమెకు సంబంధించి ఏ ఒక్క ఫొటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయలేదు. అయితే, క్లీంకార మెగా ఫ్యామిలీలోకి అడుగుపెట్టిన తర్వాత మెగా ఫ్యామిలీ తలపెట్టిన పనులన్నీ విజయవంతం అవుతున్నాయని, రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకోవడం ఖాయమని ఆ కుటుంబంలో అభిప్రాయాలు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. పవన్ కళ్యాణ్ త్వరలో తన సినిమాల షూటింగ్ లో పాల్గొననున్నారని తెలుస్తోంది.

### కేర్ టేకింగ్

రామ్ చరణ్ కూతురుకు క్లీంకార పుట్టిన దగ్గర నుంచి మెగాస్టార్ ఫ్యామిలీకి బాగా కలిరావడం ఒకవైపు ఉంటే.. క్లింకారా కోసం మెగా ఫ్యామిలీ భారీగానే ఖర్చు పెడుతుంది. ఈ చిన్నారి ఫోటోను మాత్రం ఇంతవరకు రివీల్ చేయలేదు.క్లీంకారను చూడాలని మెగా అభిమానులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే చరణ్, ఉపాసన కూతురుతో బయటకు వెళ్లినా కూడా ఆ చిన్నారి ముఖాన్ని కనిపించకుండా జాగ్రత్త పడ్డారు. మెగాఫ్యామిలీ ఫంక్షన్స్ లోనూ ఈ చిన్నారి ముఖం కనిపించలేదు. ఉపాసన ఫోటోలను షేర్ చేసినా కూడా క్లీంకార ఫేస్ కనిపించకుండా లవ్ ఎమోజీలతో కవర్ చేసింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులకు పాప జన్మించిన దగ్గర నుంచి మెగా ఫ్యామిలీతో పాటు మెగా ఫ్యాన్స్ కూడా ఆనందంలో తేలిపోతున్నారు.


ఇదిలా ఉంటే కోసం ఓ కేర్ టేకర్ ను పెట్టుకున్నారు రామ్ చరణ్ ఉపాసన. రామ్ చరణ్ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఆయన తన సినిమాలతో బిజీగా ఉన్నారు. అటు ఉపాసన కూడా అపోలో హాస్పటల్ బాధ్యతలతో బిజీగా ఉండటంతో.. క్లీంకార కోసం ఓ ప్రముఖ కేర్ టేకర్ ను ఏర్పాటు చేశారు.



ఆమె పేరు సావిత్రి.. ఈమె చాలా మంది సినీ సెలబ్రెటీల పిల్లాకు కేర్ టేకర్ గా వ్యవహరించారు. బాలీవుడ్ లో కరీనా కపూర్ కొడుకుకు కూడా సావిత్రి కేర్ టేకర్ గా వ్యవహరించారు. ముంబై వెళ్లి రామ్ చరణ్ దంపతులు సావిత్రిని కలిసి.. క్లింకారా కేర్ టేకింగ్పై చర్చించారు. అంతే కాదు క్లీంకారను చూసుకుంటున్నందుకు సావిత్రికి ఏకంగా లక్షన్నర ఇస్తున్నారని తెలుస్తోంది. అలాగే కోట్ల రూపాయిలు వెచ్చించి క్లీంకార కోసం ఇంట్లోనే కొత్త ప్రపంచాన్ని నిర్మించారట ఉపాసన.

### రెండు కుటుంబాల మధ్య గ్యాప్ లేదని తేల్చిన క్లింకారా

రామ్ చరణ్,–ఉపాసన కుమార్తె క్లీంకార రాకతో మెగా కుటుంబంలో సంతోషాలు అంబరాన్నంటాయి. వీరిద్దరికీ వివాహమైన 11 సంవత్సరాల తర్వాత బిడ్డకు జన్మనిచ్చారు. క్లీంకార బారసాల వేడుకకు ఒక ప్రత్యేకత కూడా సంతరించుకోవడం విశేషం. ఈ వేడుకకు కొద్దిమంది సన్నిహితులు, బంధువులు హాజరయ్యారు. వేడుకకు వచ్చిన అతిథులు రామ్ చరణ్ ఉపాసన గారాలపట్టి కోసం విలువైన






బహుమతులు తెచ్చారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ బంగారు కాయిన్స్ ప్రత్యేకంగా డిజైన్ చేయించి పంపించారు. అల్లు అర్జున్ తన మేనకోడలకు విలువైన కానుక పంపించారు.

అయితే, –మెగా– కాంపౌండ్‌లో గొడవలు..? అంటూ వచ్చిన ప్రచారానికి క్లింకార బారసాల వేడుక తెర దించింది. అల్లు అర్జున్ తన కోడలికి బంగారు పలకను బహుమతిగా ఇచ్చారు. క్లాంకార పేరు, పుట్టిన వివరాలు వచ్చేలా పలకపై బంగారు అక్షరాలతో చెక్కించి ఇచ్చారు. ఇటీవలి కాలంలో మెగా, అల్లు కుటుంబాల మధ్య దూరం పెరుగుతోందంటూ ప్రచారం సాగుతుండగా.. ఈ వేడుకతో అంతా ఉత్తిదేనని తేలిపోయింది.

### క్లింకారా.. పేరు కోసం

మెగాస్టార్ చిరంజీవి మనవరాలు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురు పేరు క్లింకారాగా నామకరణం చేశారు. మెగా ప్రిన్సెస్‌కి ఏ పేరు పెడతారా అని మెగా అభిమానులు, సినీ అభిమానులు, సినిమా ఇండస్ట్రీ అంతా కూడా ఎంతో ఆత్రంగా ఎదురు చూసింది. ఇలాంటి సమయంలో పండగ లాంటి ఆ వేడుక మీద పేరు పెట్టారు. జూన్ 20వ తేదీ మంగళవారం నాడు తెల్లవారుజామున 1.49 నిమిషాలకు జన్మించిన ఈ అమ్మాయికి అన్ని రకాలుగా జాతకరీత్యా అన్ని చూసుకొని ""క్లీంకార కొణిదెల" అనే పేరు పెట్టారు. ఆ పేరుని మెగాస్టార్ చిరంజీవి తన మనవరాలు పేరుని అనౌన్స్ చేశారు. అది వినగానే మెగా అభిమానులు సినిమా ఇండస్ట్రీ, సినీ అభిమానులు అందరూ కూడా మొదట ఆశ్చర్యపోయారు. పేరు చాలా వెరైటీగా ఉందని.. చాలా మోడల్ గా పెట్టారేమో అని అనుకున్నారు. కానీ ఈ పేరు వెరైటీ కాదు, మోడరన్ కాదు.. లలితా సహస్రనామాలు నుంచి తీసుకుని ఇంత చక్కటి పేరును పెట్టారు. లలితా సహస్రనామంలో ప్రతి నామానికి కూడా చక్కటి మీనింగ్ ఉంటుంది. ఆధ్యాత్మికంగా ఎంతో గొప్ప తనమైన ఆ నామాలలోంచి ఏ నామం పెట్టిన జన్మ ధన్యమే. ""క్లీంకార" అనే పేరు ఆధ్యాత్మిక మేలుకొలుపును కలిగించి, పరివర్తన, శుద్ధి చేసే శక్తిని సూచిస్తుంది. ఇలాంటి మంచి పేరుని సెలెక్ట్ చేసుకోవడం నిజంగా మెగా కుటుంబంలో ఉన్న గొప్పతనాన్ని చూపించింది. అయితే ఈ పేరు సెలెక్ట్ చేసుకోవడంలో ఎవరు ఇష్టమై ఉంటుంది? ఎవరు దీనిని కోరుకుని ఉంటారు? అనే ఆసక్తి నెలకొన్నది. అయితే ఈ పేరు సెలెక్ట్ చేయడంలో.. రామ్ చరణ్ కి ఉపాసనకి పిల్లలు పుట్టాలని సురేఖ అమ్మవారికి దండం పెట్టుకుందని.. అందుకే లలితా సహస్రనామం నుంచి ఆ పేరును సెలెక్ట్ చేసిందని అంటున్నారు. అందుకే చిరంజీవి కూడా చెంచు ఆదివాసీ దేవత భౌరమ్మ దేవి ఆశీస్సులతో మాకు ముద్దుల మనవరాలు "క్లీంకార కొణిదెల" ని పరిచయం చేస్తున్నామని ఆయన చెప్పడం జరిగింది. అంటే అమ్మవారికి సురేఖ మొక్కుకొని ఉంటుంది అని అనుకుంటున్నారు. అలాగే పిల్లలకి పేరు పెట్టేటప్పుడు మన ఇంట్లో పెద్దవాళ్ళు గాని, లేదా పూజారితో గాని పూజ చేయించి చెవిలో ఆ పేరుని మూడుసార్లు పలికించి.. ఆ తర్వాత ఆ పేరు అందరికీ బయటకు చెప్తారు. అయితే అందరూ కూడా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురికి గ్రాండ్గా ఒక పెద్ద పండితులను పిలిపించి.. వాళ్లతో పూజలు చేయించి అప్పుడు వాళ్ళ నోటితోనే పలికిస్తారని అందరూ అనుకున్నారు. కానీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కూతురు చెవిలో మొట్టమొదటిసారిగా చిరంజీవి ""క్లీంకార కొణిదెల" అని మూడుసార్లు పలికి ఆ తర్వాత ఆ పేరుని ఆయన బయటకు చెప్పడం జరిగింది.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 22, జూన్ 2024

























మంగళగిరి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఈరోజు తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన నేను... శాసనసభ్యుడిగా ప్రమాణం చేయడం నా జీవితంలో మరపురాని ఘట్టం. అయిదేళ్ల క్రితం ఓడినచోటే రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన మంగళగిరి ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తాను. రాష్ట్రంలో కూటమి నేతృత్వాన కొలువైన ప్రజాప్రభుత్వం 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పనిచేస్తుంది.





జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 22, జూన్ 2024









## సభలో అందరిచూపు లోకేష్ వైపే..

మంగళగిరి ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో విజయం సాధించిన లోకేష్ తొలిసారి శాసన సభ్యుడి హోదాలో అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ సందర్భంగా ఆయన తన మంత్రివర్గ సహచరులు శాసనసభ సభ్యుల వద్దకు వెళ్లి తనను తాను పరిచయం చేసుకుని వారిని అభినందించారు. ప్రధానంగా సభలోనే ఉన్న తన తండ్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లిన లోకేష్‌ను చంద్రబాబు అభినందించిన దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ విధంగా తండ్రి కొడుకులు ఒకే సభలో ఉండటం బహుశా విభజిత ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో ఇదే తొలిసారి.

లోకేష్ గతంలో శాసనసభలో మంత్రి హోదాలో అడుగుపెట్టినప్పటికీ అప్పుడు ఆయన శాసన మండలి సభ్యుడు. అంతేకాదు చంద్రబాబు నాయుడు.. బావమరిది నందమూరి బాలకృష్ణ. ఆయన అల్లుడు లోకేష్.. ఇలా నారా, నందమూరి- కుటుంబాలు అసెంబ్లీలో సభ్యులవటం కూడా ఒక విశేషం.



## అద్వితీయం, అనిర్వచనీయం..







Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144